

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 275 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 11 ఫిబ్రవరి 2026 | వెల : 4/-



### అవిశ్వాసం తేలేదాకా
## కుర్చీ ఎక్కను..

- స్పీకర్ ఓం బిర్లా సంచలన నిర్ణయం!
- లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా విపక్షాల అవిశ్వాస తీర్మానం నోటీసు
- ఈ విషయం తేలేదాకా విధులకు దూరంగా ఉంటానన్న ఓం బిర్లా
- ఇది తన నైతిక బాధ్యత అని, చర్చ జరగాల్సిందేనని స్పష్టం చేసిన స్పీకర్
- మార్చి 9న అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగే అవకాశం




### లిబియా తీరంలో
## వలసదారుల పడవ మునక..

- లిబియా తీరంలో రబ్బరు బోటు బోల్తా
- 55 మంది వలసదారులలో 53 మంది మృతి
- మృతుల్లో ఇద్దరు పసిపిల్లలు కూడా ఉన్నట్లు వెల్లడి
- ఈ ఏడాది మధ్యధరా సముద్రంలో 500 మంది మరణించినట్లు ఐఓఎం అంచనా
- లిబియాలో నెలకొన్న అరాచకమే కారణమంటున్న నిపుణులు

# నేడే పుర పోరు

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం సర్వం సిద్ధం

- బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్
- ఓటింగ్ కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు సిద్ధం
- అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు
- కంట్రోల్‌రూమ్ నుంచి ప్రత్యక్ష పర్యవేక్షణ




హైదరాబాద్

మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కి సర్వం సిద్ధమైంది. మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల ఎన్నికల పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి బ్యాలెట్ పేపర్లు, బాక్సులు, ఇతర ఎన్నిక సామగ్రిని తీసుకొని ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. జిల్లాలన్నింటిలోనూ పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. విస్తృతంగా తనిఖీలు చేయాలని ఓట్ల లెక్కింపు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల బృందాలకు ఎస్ఈసీ రాణికుముదిని దిశానిర్దేశం చేశారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2,982 వార్డుల్లో - మిగతా3లో



### మున్సిపల్ ఎన్నికల్లో
## బీజేపీ గెలుస్తుంది


- 'కావాలంటే మీరు రేవంత్‌ఖాన్ అని మార్చుకోండి'
- తాను ఎవరికీ దత్తపుత్రుడ్ని కాదనే విషయాన్ని రేవంత్ తెలుసుకుంటే మంచిదన్నారు
- కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్‌రెడ్డిదా..? లేక కిషన్‌రెడ్డిదా?
- ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఒక సీటు రాదని మాట్లాడారు
- నా పేరు మార్చినా ఎన్ని మాట్లాడినా గెలిచేది బీజేపీనే

ఢిల్లీ

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని కేంద్రమంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తాను ఎవరికీ దత్తపుత్రుడ్ని కాదనే విషయాన్ని రేవంత్ తెలుసుకుంటే మంచిదన్నారు. తన తల్లి పెట్టిన పేరును మార్చడానికి రేవంత్ ఎవరని, కావాలంటే రేవంత్.. రేవంత్‌ఖాన్ అని పేరు మార్చుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మజ్లిస్‌తో మీరు కాపురం చేసినన్నాళ్లూ తాము నిప్పులు - మిగతా3లో

## 'నా పుస్తకం స్టేటస్ ఇదే'

- 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'పై ఎంఎం నరవణె ట్వీట్
- 24 గంటల్లో రెండోసారి 'పెంగ్విన్' వివరణ
- ప్రీ ఆర్డర్ పుస్తకాలు, పబ్లిష్ అయిన పుస్తకాలు ఒకేలా ఉండవని చెప్పిన ప్రచురణ సంస్థ





## పాలన మీద పట్టు లేదు, పట్టి లేదు

- ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్న ఏపీ..
- ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నరు..? : హరీష్ రావు
- మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు
- ఇండ్లెంట్లు లేవు, బోర్డు అనుమతులు లేవు
- ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్నది

హైదరాబాద్

కృష్ణా నదీ జలాలను ఏపీ అప్పనంగా తీసుకుపోతున్నదని.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని చోద్యం చూస్తున్నాడని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆరోపించారు. తాను పూర్తి ఆధారాలతో మాట్లాడుతున్నానని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు అన్నారు. ఇండ్లెంట్లు లేవు, బోర్డు అనుమతులు లేవు. ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్నది. తెలంగాణ - మిగతా3లో






### రూ.3.25 లక్షల కోట్లతో 114 రఫేల్ యుద్ధవిమానాలు

- అతి పెద్ద రక్షణ ఒప్పందానికి ఈ వారమే డీల్!
- 'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ యుద్ధ విమానాలు కీలకం
- హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు

# పదవుల పండుగ!

- మున్సిపల్ ఎన్నికల తర్వాత పదవులు...
- ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులను భర్తీతో పాటు క్యాబినెట్ విస్తరణ
- ఎన్నికలకు ముందు ఆ తర్వాత నేతలకు ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టాలని భావిస్తున్నారట
- క్యాబినెట్‌లో మిగిలిన రెండు మంత్రి పదవులతో పాటు పలు కీలకమైన కార్పొరేషన్ పదవులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు



హైదరాబాద్

మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులను భర్తీతో పాటు క్యాబినెట్ విస్తరణ చేయనున్నారా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఎన్నికలకు ముందు ఆ తర్వాత నేతలకు ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టాలని భావిస్తున్నారట. అయితే కొందరు తమకు పదవులు ఇవ్వకపోతే ఊరుకునేది లేదని అల్టిమేటం జారీ చేస్తున్నారట. ఇంకొందరు అయితే తమకు పదవులు ఇవ్వకపోయినా సరే, కానీ వేరే పార్టీ నుంచి వచ్చిన వలస నేతలకు పోస్టులు ఇవ్వొద్దని అగ్రనేతలకు తేల్చి చెబుతున్నారట. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కాంగ్రెస్ పార్టీలో పదవుల జాతర స్టార్ట్ కానుందట. క్యాబినెట్‌లో మిగిలిన రెండు మంత్రి పదవులతో పాటు పలు కీలకమైన కార్పొరేషన్ పదవులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోందట. మరోవైపు కులసంఘాల కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీపై కూడా - మిగతా3లో


## అసోంలో 2.4 లక్షల ఓట్లు తొలగింపు

- ఎస్ఆర్ అనంతరం కొత్త ఓటర్ల జాబితా విడుదల
- రాష్ట్రంలో మొత్తం 2,49,58,139 మంది ఓటర్లు
- మొదట ఇంటిగ్రేటెడ్ ఓటర్ల జాబితాను గత ఏడాది డిసెంబర్ 27న ప్రకటించారు
- రాష్ట్రంలోని 126 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్ఆర్ నిర్వహించి తాజా జాబితా విడుదల



# అవిశ్వాసం తేలేదాకా కుర్చీ ఎక్కను..


ఢిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. అవిశ్వాస తీర్మానంపై స్పష్టత వచ్చే వచ్చే వరకు లోక్‌సభకు రాకూడదని నిర్ణయం తీసుకున్నారు. మార్చి 9న అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగనుంది. లోక్‌సభ సమావేశాలు ప్రారంభం నుంచి స్పీకర్ ఓంబిర్లా సభ నిర్వహణలో పక్షపాతం చూపిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. లోక్‌సభలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. తనపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగి, పరిష్కారం లభించేంత వరకు స్పీకర్ స్థానంలో కూర్చోకూడదని ఓం బిర్లా సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇది తన నైతిక బాధ్యత అని, స్పీకర్ స్థానంపై సందేహాలు వ్యక్తమైనప్పుడు తక్షణం చర్చ జరగాలనే సందేశం ఇవ్వడానికే ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నట్లు లోక్‌సభ సచివాలయ వర్గాలు వెల్లడించాయి. మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ



సహా ఇతర విపక్షాలు ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చాయి. స్పీకర్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, ఇటీవల 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(ఛ) కింద ఈ నోటీసును సమర్పించాయి. దీనిపై సుమారు 120 మంది విపక్ష ఎంపీలు సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. తన అభిప్రాయాన్ని మంగళవారం వివిధ పార్టీల నేతలకు, ప్రతిపక్ష నాయకులకు కూడా తెలియజేశారు. ప్రభుత్వం గానీ, ప్రతిపక్షాలు గానీ కోరినా తాను తన నిర్ణయాన్ని మార్చుకోబోనని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ అవిశ్వాస తీర్మానంపై చర్చ బడ్జెట్ సమావేశాల రెండో భాగం తొలి రోజైన మార్చి 9న జరిగే అవకాశం ఉంది. అప్పటివరకు ఓం బిర్లా స్పీకర్ సీటుకు దూరంగా ఉండనున్నారు. పార్లమెంటరీ చరిత్రలో స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాసం ఎప్పుడూ నెగ్గనప్పటికీ, తాజా పరిణామంతో బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.

# నా పుస్తకం స్టేటస్ ఇదే

మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె పుస్తకం ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీపై రాజకీయపరమైన, న్యాయపరమైన దుమారం రేగుతోంది. పార్లమెంటు సమావేశాల్లోనూ ఈ పుస్తకమే హాట్ టాపిక్‌గా మారింది. ఆ బుక్ ఇంకా ప్రచురితం కాలేదని కేంద్ర ప్రభుత్వం వాదిస్తుండగా, పుస్తకం ఇప్పటికే ప్రచురితమైందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అంటున్నారు. మార్కెట్లో ఆ పుస్తకాన్ని అమ్ముతున్నారని మంగళవారం ఉదయం ఆయన వ్యాఖ్యానించారు. ఈ గందరగోళం నేపథ్యంలో ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తక రచయిత, మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె స్పందించారు. 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదు. అది ప్రీ ఆర్డర్ దశలోనే ఉంది. ప్రచురితం అయిన బుక్, ప్రీ ఆర్డర్ దశలో ఉన్న బుక్ ఒకటి కావు' అంటూ ఎక్స్ వేదికగా పెంగ్విన్ ర్యాండమ్ హౌజ్ ఇండియా విడుదల చేసిన ప్రకటనను ఆయన రీపోస్ట్ చేశారు. "నా పుస్తకం ప్రస్తుత స్టేటస్ ఇదే" అని ఈ రీపోస్ట్‌లో ఎంఎం నరవణె కామెంట్ పెట్టారు. దీంతో ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని తేటతెల్లమైంది.



### 24 గంటల్లో రెండోసారి పెంగ్విన్ వివరణ

ఎంఎం నరవణె లేదా పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్‌లలో ఎవరో ఒకరు అబద్ధం చెబుతున్నారని మంగళవారం ఉదయం రాహుల్ గాంధీ అన్నారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకాన్ని మార్కెట్లో అమ్ముతున్నారని ఆయన తెలిపారు. దీనికి స్పందనగా, మంగళవారం మళ్లీ పెంగ్విన్ వివరణను విడుదల చేసింది. ఆ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని, అది మార్కెట్‌లో అందుబాటులో లేదని పునరుద్ఘాటించింది. ప్రీ ఆర్డర్ పుస్తకాలు, పబ్లిష్ అయిన పుస్తకాలు ఒకటి కావని తేల్చి చెప్పింది. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ప్రీ ఆర్డర్ దశలోనే ఉందని పెంగ్విన్ స్పష్టం చేసింది. అధికారికంగా విడుదల చేసి, రిటైల్ వేదికల్లో విక్రయానికి సిద్ధంగా ఉంచిన పుస్తకాలను మాత్రమే ప్రచురితమైన వాటిగా పరిగణిస్తారని వెల్లడించింది. ప్రీ ఆర్డర్ అనేది ప్రామాణికమైన పబ్లిషింగ్ పద్ధతి అని, రీడర్లు, రీటైలర్ల నుంచి అడ్వాన్స్ ఆర్డర్లను పొందేందుకు ఈ పద్ధతిని వినియోగిస్తామని పేర్కొంది. పెంగ్విన్ ఈ అంశంపై వివరణను విడుదల చేయడం గత 24 గంటల్లో ఇది రెండోసారి.

### ఈ పుస్తకాన్ని సర్క్యులేట్ చేస్తే కాపీరైట్ ఉల్లంఘన

ఈ అంశంపై సోమవారం రాత్రి కూడా పెంగ్విన్ ఓ వివరణను విడుదల చేసింది. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ప్రచురణపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు ఆ పుస్తకాన్ని డిజిటల్ రూపంలో కానీ, ప్రింట్ రూపంలో కానీ తాము ప్రచురించలేదని తెలిపింది. ఆ బుక్‌ను ఎక్కడా తాము విడుదల చేయలేదని తేల్చి చెప్పింది. ఒకవేళ ఎవరైనా ఈ పుస్తకంలోని భాగాలను సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేస్తే కాపీరైట్ ఉల్లంఘనకు పాల్పడిన వారు అవుతారని పేర్కొంది.

### ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు

మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె ప్రచురితం కాని పుస్తకాన్ని సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారనే ఆరోపణతో ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ప్రచురణకు భారత రక్షణ శాఖ నుంచి అనుమతి లభించలేదని, అదే టైటిల్‌తో కూడిన పుస్తకం కాపీని సోషల్ మీడియాలో ఎవరైనా వ్యాప్తి చేస్తే ఊరుకునేది లేదని ఢిల్లీ పోలీసులు సోమవారం హెచ్చరించారు. ఆ పుస్తకం ప్రచురణ కోసం పబ్లిషింగ్ కంపెనీ పెంగ్విన్ ర్యాండమ్ హౌజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు ఇంకా అధికారిక అనుమతులు మంజూరు కాలేదని తేల్చి చెప్పారు. ఇంకా ప్రచురితం కాని ఆ పుస్తకం పీడీఎఫ్ కాపీలను పలు వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ మార్కెటింగ్ వెబ్‌సైట్లలో ప్రదర్శిస్తున్నారని తాము గుర్తించామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. దీనిపై తమ స్పెషల్ సెల్ కేసును నమోదుచేసుకొని, సమగ్రంగా దర్యాప్తు చేస్తోందన్నారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకాన్ని ప్రచురితం కాకముందే ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారా? ఈ తరహా పుస్తకాల ప్రచురణ కోసం ప్రభుత్వ అనుమతులను పొందాలనే నియమాన్ని ఉల్లంఘించారా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఢిల్లీ పోలీసులు చెప్పారు.

### బుక్ విడుదలైందని 2023లోనే నరవణె ట్వీట్ : రాహుల్ గాంధీ

ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం గురించి తాజాగా మంగళవారం ఉదయం రాహుల్ గాంధీ కీలక కామెంట్స్ చేశారు. తన పుస్తకం అందుబాటులోకి వచ్చిందని, చదివి ఎంజాయ్ చేయాలని కోరుతూ స్వయంగా ఎంఎం నరవణె 2023లో ఒక ట్వీట్ చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని చూస్తుంటే పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్, ఎంఎం నరవణెలలో ఎవరో ఒకరు అబద్ధం చెబుతున్నట్లుగా అనిపిస్తోందన్నారు. ఈ ఇద్దరూ నిజం చెప్పే అవకాశమే లేదని రాహుల్ పేర్కొన్నారు. అలాంటప్పుడు ఈ బుక్ అమెజాన్‌లో అందుబాటులో ఉందంటూ, దాన్ని కొనండి అని కోరుతూ గతంలో ఎంఎం నరవణె ఎందుకు ట్వీట్ చేశారని ఆయన ప్రశ్నించారు. తాను పెంగ్విన్ కంటే ఎంఎం నరవణెనే ఎక్కువగా నమ్ముతానని రాహుల్ గాంధీ తెలిపారు. మొత్తం మీద పుస్తకంలో నరవణె రాసిన పలు అంశాలు మోదీ సర్కారును అసౌకర్యానికి గురి చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఈ బుక్‌పై ఎవరు నిజం చెబుతున్నారో మీరే తేల్చాలని మీడియాకు రాహుల్ సూచించారు.

# రూ.3.25 లక్షల కోట్లతో 114 రఫేల్ యుద్ధవిమానాలు

భారత రక్షణ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలుకానుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు వణుకు పుట్టించిన రఫేల్ యుద్ధ విమానాలను భారీ సంఖ్యలో కొనుగోలు చేసేందుకు భారత్ సిద్ధమైంది. ఇందుకోసం ఫ్రాన్స్‌తో అతిపెద్ద రక్షణ ఒప్పందం కుదుర్చుకోనుంది. 3 లక్షల 25 వేల కోట్ల వ్యయంతో 114 రఫేల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేయనుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఈ నెల 18న భారత పర్యటనకు రానున్న నేపథ్యంలో ఈ ఒప్పందానికి రక్షణ మంత్రిత్వ శాఖ ఈ వారమే ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఒకవేళ ఈ డీల్ ఖరారైతే దేశ చరిత్రలో అతి పెద్ద రక్షణ ఒప్పందంగా నిలుస్తుంది. అంతేకాకుండా ప్రపంచంలోనే ఫ్రాన్స్ వెలుపల రఫేల్ విమానాలను అత్యధికంగా నిర్వహించే దేశంగా భారత్ అవతరిస్తుంది.

### 176కు రఫేల్ విమానాల సంఖ్య

ఈ కొనుగోలు ఒప్పందంలో 114 రఫేల్ యుద్ధ విమానాల్లో 88 సింగిల్ సీటర్ కాగా, 26 ట్విన్ సీటర్ యుద్ధ విమానాలు ఉన్నాయి. ఈ డీల్‌లో అత్యంత కీలకమైన అంశం ఏంటంటే దాదాపు 100 విమానాలను భారత్‌లోనే తయారు చేస్తారు. దీనివల్ల అత్యాధునిక 'ఫైటర్ జెట్ టెక్నాలజీ' మన దేశానికి బదిలీ అవుతుంది. మేక్ ఇన్ ఇండియా కల సాకారానికి మరో అడుగు ముందుకు పడుతుంది. వాయుసేన అవసరాల దృష్ట్యా, సుమారు 18 విమానాలను ఫ్రాన్స్ నేరుగా ఫ్లై-అవే కండిషన్‌లో అందజేస్తుంది. భారత్ వద్ద ఇప్పటికే 36 రఫేల్ యుద్ధ విమానాలు ఉన్నాయి. 2024 డిసెంబర్‌లో రఫేల్ జ వేరియంట్ భారత వైమానిక దళంలోకి చేరింది. ఆ తర్వాత 26 నేవల్ వేరియంట్లను భారత్ ఆర్డర్ చేసింది. ఇందులో వీ వెర్షన్ విలువ రూ. 63 వేల కోట్లుగా తెలుస్తోంది. కొత్త యుద్ధ విమానాలు అందుబాటులోకి వస్తే మొత్తం రఫేల్ విమానాల సంఖ్య 176కు పెరుగుతుంది.

### 'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ యుద్ధ విమానాలు కీలకం



పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా గత ఏడాది మే నెలలో భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ యుద్ధ విమానాలు కీలకంగా వ్యవహరించాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో రఫేల్ విమానాలు ౫జాూ్రా క్షిపణులను ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఇవి సుమారు 250 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న శత్రువుల బంకర్లు లేదా స్థావరాలను అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేయగలవు. రఫేల్ యుద్ధ విమానానికి ఉన్న అత్యంత ముఖ్యమైన రక్షణ వ్యవస్థ స్పెక్ట్రా. ఇది శత్రువుల రాడార్లు, లేజర్లు ,క్షిపణుల నుంచి వచ్చే ముప్పులను ముందే గుర్తిస్తుంది. శత్రువుల రాడార్ సిగ్నల్స్‌ను జామ్ చేయడం ద్వారా విమానం ఎక్కడుందో తెలియకుండా మభ్యపెడుతుంది. దీనివల్ల రఫేల్ శత్రువుల కంటికి చిక్కకుండా దాడులు చేయగలదు. లద్దాఖ్‌లో వాస్తవాధీన రేఖ వెంబడి కూడా రఫేల్ విమానాలను భారత్ గతంలో మోహరించి చైనా కదలికలపై నిఘా పెట్టింది. రఫేల్ యుద్ధ విమానం గగనతలంలోనూ, భూతలంపై ఉన్న లక్ష్యాలను ఛేదించేందుకు మీటియోర్, హ్యామర్ క్షిపణులను ప్రయోగిస్తుంది. రఫేల్ యుద్ధ విమానం =దీజు2 యాక్టివ్ ఎలక్ట్రానిక్ స్కాన్డ్ అర్రే అనే అధునాతన రాడార్‌ను కలిగి ఉంటుంది. ఇది ఒకేసారి అనేక శత్రు లక్ష్యాలను ట్రాక్ చేయగలదు. ఇది చాలా తక్కువ ఎత్తులో ప్రయాణిస్తున్నప్పుడు కూడా స్పష్టమైన మ్యాపింగ్‌ను అందిస్తుంది. అంతేకాకుండా రఫేల్ ఖీూా అనే టార్గెటింగ్ వ్యవస్థ కలిగి ఉంటుంది. ఇది రాడార్ ఉపయోగించకుండానే శత్రు విమానాలను గుర్తించే ఒక అద్భుతమైన వ్యవస్థ.

### హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు

రఫేల్ యుద్ధ విమానాల తయారీలో ప్రముఖ సంస్థ అయిన దసో ఏవియేషన్, భారత్‌కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య గత ఏడాది జూన్‌లో నాలుగు చారిత్రాత్మక ఉత్పత్తి బదిలీ ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందాల్లో భాగంగా, హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. ఈ తయారీ కేంద్రంలో రఫేల్ యుద్ధ విమానానికి సంబంధించిన కీలకమైన నిర్మాణ భాగాలను తయారు చేస్తారు. ఇక్కడి నుంచి మొదటి ఫ్యూజ్‌లేజ్ విభాగాలు 2028 నాటికి బయటకు వస్తాయని తెలుస్తోంది.

### స్వదేశీ సాంకేతికతపై కూడా దృష్టి

మరోవైపు, భారత నౌకాదళం కేవలం దిగుమతులపైనే కాకుండా స్వదేశీ సాంకేతికతపై కూడా దృష్టి పెడుతోంది. ఐ=ఋూ ప్రస్తుతం స్వదేశీ 5వ తరం యుద్ధ విమానాలను అభివృద్ధి చేస్తోంది. వీటిని 'ట్విన్-ఇంజిన్ డెక్-బేస్డ్ ఫైటర్స్' (౧జుణదీఖీ) అని పిలుస్తారు. ఇవి ప్రత్యేకంగా విమాన వాహక నౌకల డెక్ నుంచి పనిచేసేలా రూపొందిస్తున్నారు. వాయుసేన కోసం ూవీజూ యుద్ధ విమానం ఎలా పనిచేస్తుందో, నౌకాదళం కోసం ౧జుణదీఖీ అలా పనిచేస్తుందని రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. భారత వైమానిక దళానికి ప్రస్తుతం 29 స్క్వాడ్రన్‌లు అందుబాటులో ఉన్నాయి. చైనా, పాకిస్థాన్‌ల నుంచి పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి ఫ్రాన్స్‌తో మెగా డీల్ భారత్‌కు దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

## లిబియా తీరంలో వలసదారుల పడవ మునక..

## 53 మంది మృతి

లిబియా తీరంలో మరో ఘోర ప్రమాదం జరిగింది. వలసదారులు, శరణార్థులతో వెళుతున్న ఒక రబ్బరు బోటు మధ్యధరా సముద్రంలో మునిగిపోవడంతో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) అధికారికంగా ధృవీకరించింది. లిబియాలోని అల్-జావియా నుంచి గురువారం రాత్రి 55 మందితో ఈ బోటు బయలుదేరింది. ప్రయాణం మొదలైన ఆరు గంటల తర్వాత, జువారా తీరానికి సమీపంలో బోటులోకి నీరు చేరి మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో నైజీరియాకు చెందిన ఇద్దరు మహిళలు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో ఒకరు తన భర్తను కోల్పోగా, మరొకరు తన ఇద్దరు పిల్లలను కోల్పోయినట్లు కన్నీటిపర్యంతమయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ఘటన గత గురువారం జరిగినా, ఐఓఎం సోమవారం దీన్ని వెలుగులోకి తెచ్చింది. 2026లో ఇప్పటివరకు మధ్యధరా సముద్రం దాటే ప్రయత్నంలో దాదాపు 500 మంది మరణించడం లేదా గల్లంతవడం జరిగిందని ఐఓఎం తెలిపింది. ముఖ్యంగా శీతాకాలంలో స్మగ్లర్లు నడిపే పడవలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని, చాలా సంఘటనలు నమోదు కావడం లేదని పేర్కొంది. 2011లో గడాఫీ మరణం తర్వాత లిబియాలో అస్థిరత పెరిగింది. ఆఫ్రికా దేశాల నుంచి యూరప్ కు వెళ్లే వలసదారులకు ఇది ప్రధాన మార్గంగా మారింది. హింస, దోపిడీ, బలవంతపు చాకిరీ వంటి భయానక పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకే ప్రజలు ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలకు సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలో, మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను అరికట్టడంతో పాటు, వలసలకు చట్టబద్ధమైన, సురక్షితమైన మార్గాలను ఏర్పాటు చేయాలని ఐఓఎం అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది.

## అసోంలో 2.4 లక్షల ఓట్లు తొలగింపు..

అసోంలో 2.4 లక్షల ఓట్లను తొలగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త ఓటర్ల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. అసోంలో ఎన్నికల సంఘం స్పెషల్ రివిజన్ (ఎస్ఆర్) నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని 126 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్ఆర్ నిర్వహించి తాజా జాబితా విడుదల చేసింది. దీని ప్రకారం రాష్ట్రంలో మొత్తం 2,49,58,139 మంది ఓటర్లున్నారు. ఇంతకుముందు ఉన్న 2,52,01,624 మంది ఓటర్లలోంచి 2,43,485 మందిని తొలగించింది. తాజా జాబితా ప్రకారం అసోంలో 1,24,82,213 మంది పురుష ఓటర్లు, 1,24,75,583 స్త్రీ ఓటర్లు, 343 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. మొదట ఇంటిగ్రేటెడ్ ఓటర్ల జాబితాను గత ఏడాది డిసెంబర్ 27న ప్రకటించారు. అంతకుముందు నవంబర్ 22 నుంచి డిసెంబర్ 20 వరకు ఇంటింటికీ తిరిగి ఓటర్ జాబితా సర్వే నిర్వహించారు. ఇందులో సరైన ధృవపత్రాలు లేని వారు, మరణించిన వారు, అలాగే రెండు లేదా అంతకంటే ఎక్కువ ఓట్లు కలిగి ఉన్నవారి పేర్లను జాబితా నుంచి తొలగించారు. డిసెంబర్ 27న డ్రాఫ్ట్ ప్రకటించిన తర్వాత మార్పులు, చేర్పులు, అభ్యంతరాలకు ఓటర్లకు జనవరి 22 వరకు సమయమిచ్చారు. ఈ లోపు వచ్చిన ఫిర్యాదులు అన్నీ పరిష్కరించి తాజాగా తుది జాబితా విడుదల చేశారు. వచ్చే మార్చి-ఏప్రిల్‌లో అసోంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే ఓట్ల విషయంలో ఈసీ కీలకంగా వ్యవహరిస్తోంది.

## ఐఐటీ కాన్పూర్‌కు రూ.13.40 కోట్ల విరాళం

**1976 బ్యాచ్ పూర్వ విద్యార్థుల దాతృత్వం**

**ఐఐటీ కాన్పూర్ 1976 బ్యాచ్‌కు 50 వసంతాలు పూర్తి**

**ఆత్మీయ సమ్మేళనంతో స్వర్ణోత్సవ వేడుకల నిర్వహణ**

**దేశ, విదేశాల నుంచి తిరిగి క్యాంపస్‌కు చేరుకున్న పూర్వ విద్యార్థులు**




ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) కాన్పూర్‌లో 1976 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు తమ కళాశాల పట్ల దాతృత్వం చాటుకున్నారు. ఆ క్యాంపస్‌లో చదివి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా, ఆ పూర్వ విద్యార్థులు స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ క్రమంలోనే తమ కళాశాలకు ఏకంగా రూ. 13.40 కోట్ల విరాళం అందించారు. ప్రస్తుతం ఈ బ్యాచ్‌కు సంబంధించిన వారంతా ఉద్యోగాల రీత్యా దేశ, విదేశాల్లో స్థిరపడ్డారు. తమ 50 ఏళ్ల కిందటి విద్యార్థి జీవితాల జ్ఞాపకాలను గుర్తుచేసుకునేలా తిరిగి అందరూ అక్కడికి చేరుకుని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

### భావితరాలను బలోపేతం చేసేలా

పూర్వ విద్యార్థులు 50 వసంతాల స్వర్ణోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ కార్యక్రమంలో ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్, ప్రొఫెసర్ మణీంద్ర అగర్వాల్ మాట్లాడుతూ, "ఐఐటీ పూర్వ విద్యార్థులు తాము సాధించిన విజయాలు, పాటించే విలువల పట్ల గర్వంగా ఉంది. ఈ 1976 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం, స్వర్ణోత్సవ వేడుకలు వ్యక్తిగత, వృత్తిపరమైన విజయంగా మాత్రమే పరిగణించం. ఈ కాలేజ్ పట్ల వారి శాశ్వత సంబంధాన్ని కూడా ఇది సూచిస్తుంది. క్యాంపస్ పురోగతి కోసం పాటుపడుతూ, దీనికోసం మద్దతు తెలుపుతున్న వారి నిబద్ధత, భవిష్యత్ తరాల కోసం ఐఐటీ కాన్పూర్ విద్యా, సంస్థాగత వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తుంది" అని ఆయన పూర్వ విద్యార్థులను కొనియాడారు.

### సమన్వయం, సమష్టి కృషితో!

కాన్పూర్ ఐఐటీ క్యాంపస్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమానికి వితరణ అందించిన విద్యార్థులు తమ సమష్టి కృషి, అందరి సమన్వయాన్ని తెలుపుతూ ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. ఇది తమ బ్యాచ్ పట్ల సమష్టి సహకారం, కృతజ్ఞతా భావం, తమ కళాశాల నిరంతర పురోగతికి దోహదపడాలనే వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ మేరకు స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రొఫెసర్ అమీ కర్కరే కూడా మాట్లాడుతూ, "ఐఐటీ కాన్పూర్‌కు పూర్వ విద్యార్థుల ప్రోత్సాహం ఎంతో ఉంది. ఇప్పుడు 1976 బ్యాచ్ వారి క్యాంపస్ పట్ల చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధికై వారు చేస్తున్న కృషి ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి" అని ఆయన తమ సంతోషం వ్యక్తం చేశారు.

### నేటి తరం విద్యార్థులను ప్రేరేపించేలా!

ఎక్కడెక్కడో స్థిరపడి, అనూహ్యంగా 50 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకుంటున్న విద్యార్థుల చరిత్రాత్మక ఆత్మీయ సమ్మేళనం ఎంతో ప్రత్యేకమని ప్రొఫెసర్ అమీ కర్కరే అన్నారు. వారికి జీవితాన్నిచ్చిన కళాశాలకు ఉదారమైన సహకారాన్ని అందిస్తున్న వారి అభిమానం బాధ్యతను తెలియజేస్తుందన్నారు. ఈ తరహా ప్రోత్సాహంతో రాబోయే విద్యార్థులకు మరిన్ని అవకాశాలు, అధ్యాపక నైపుణ్యం మరింత మెరుగుపరిచేలా చేస్తాయని ఆయన వివరించారు. నేటి కొత్త తరం విద్యార్థులకు కాలేజ్‌తో అనుసంధానంగా ఉండేందుకు ప్రేరేపిస్తుందని ప్రొఫెసర్ తెలిపారు.

### తరగతి గదిలో సెల్ఫీలు దిగుతూ!

క్యాంపస్‌ను వీడి 50 సంవత్సరాల తర్వాత, తిరిగి ఇన్‌స్టిట్యూట్‌లో కలుసుకున్న పూర్వ విద్యార్థులు ముందుగా, తమ తరగతి గదిని వీక్షించారు. అక్కడ తమ జ్ఞాపకాలు, అనుభూతులతో విద్యార్థి జీవితాన్ని మళ్లీ గుర్తు చేసుకున్నారు. ఆ ఆనంద క్షణాల్ని నెమరేసుకునేలా, వారి మొబైల్ ఫోన్లలో సెల్ఫీలు దిగి, జ్ఞాపకాలను పదిలంగా భద్రపరుచుకున్నారు. వారు ఆ కాలేజ్‌లో చదివి 50 ఏళ్లు గడిచిపోయాయని, దీన్ని నమ్మలేకపోతున్నామని అన్నారు. ఐఐటీ కాన్పూర్ తరహా లాంటి క్యాంపస్ మరెక్కడా లేదని వారు భావోద్వేగానికి గురయ్యారు.

### మరో బ్యాచ్ విద్యార్థులూ!

ఇదే కాలేజ్‌కు చెందిన 1980 బ్యాచ్ విద్యార్థులు కూడా గతేడాది తమ 45వ అపూర్వ సమ్మేళనం సందర్భంగా క్యాంపస్‌లో అభివృద్ధి కార్యకలాపాల కోసం రూ. 4.2 కోట్లు విరాళంగా ఇచ్చారు. 63 మంది పూర్వ విద్యార్థులు కలిసి వారి ఇన్‌స్టిట్యూట్ నిరంతర పురోగతికి దోహదపడటానికి ఈ డొనేషన్‌తో వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.

# పాలన మీద పట్టు లేదు, పట్టి లేదు

-మొదటిపేజీ తరువాయి

ఇరిగేషన్ శాఖ కేఆర్ఎంబీకి రాసిన లేఖ ఇది.దీని ప్రకారం 664 టిఎంసీలు అంటే 80శాతం నీళ్లు ఏపీ వాడుకున్నది. ఇంతగా ఏపీ వినియోగిస్తుంటే ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నడని హరీష్ రావు ప్రశ్నించారు.

28 జనవరి నాడు తాత్కాలిక ఒప్పందం 66:34 ప్రకారం దాటి ఏపీ ఇప్పటికే 664 టీఎంసీలు వాడుకున్నదని హరీష్ రావు తెలిపారు. ఇంకా రెండు రోజుల్లో ఏపీ వినియోగం వాటా దాటుతుంది అని కేఆర్ఎంబీకి లేఖ రాసింది.వెంటనే బోర్డు మీటింగ్ పెట్టండి, ఏపీ నీటి దోపిడిని ఆపండి అని ఈఎన్సీ రాసిన లేఖలో ఉంది.28న లేఖ రాసిండు, 31న ఈఎన్సీ రిటైర్ అయ్యారు.ఈఎన్సీ రిటైర్ అయిన తర్వాత వారం రోజుల దాకా పోస్టు నింపలేదు.లెక్కకు మించి నీళ్లు తీసుకుపోతుంటే మనకు ఈఎన్సీ పోస్టు నింపలేదు.వారం రోజుల తర్వాత మీడియా ప్రశ్నిస్తే పోస్టు నింపింది.బోర్డు మెంబర్ ఆయన. ఖాళీ పోస్టు ఎందుకు పెట్టారు.వాటా కుదరలేదా..? మాట కుదరలేదా.. ? వారం రోజులు ఎందుకు ఖాళీగా ఉంచారు.. రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్టదా.. ? అని హరీష్ రావు ప్రశ్నించారు.

ఈ వాటర్ ఇయర్‌లో జనవరి 29,2026 నాటికి ఏపీ 664 టీఎంసీలు వాడుకున్నది.టెంపరరీ అగ్రిమెంట్ ప్రకారం ఏపీ 66 శాతమే వాడాలి.కానీ 80 శాతం వాడింది.రేవంత్ రెడ్డి, నీళ్ల మంత్రి గడ్డి పీకుతున్నడా..?చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నట్లుఉత్తరాలు రాయడం తప్ప ఏం చేస్తున్నారు. ముఖ్యమంత్రి అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ కోసం అడగడు. రేవంత్‌కు గురువు గారు ఉన్నరని భయం. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి నీళ్లు తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం కండ్లు మూసుకు ప్రవర్తిస్తున్నదని మండిపడ్డారు. వేసవి వస్తున్నది, తెలంగాణకు నీటి అవసరాలు ఉన్నయి. పంటలకు, పారిశ్రామిక అవసరాలు ఉన్నాయన్నారు.

**రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గురు దక్షిణ చెల్లిస్తున్నడు..**

తెలంగాణ అవసరాలు పట్టించుకునే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా..? తాత్కాలికంగా అయినా మనం 34శాతం వినియోగించుకోవాలి కానీ వినియోగించుకున్నది 20 శాతం వాటా. మన రాష్ట్రానికి 174 టీఎంసీలు వాడుకునేది ఉన్నది. అయినా వినియోగించుకోరు. ఈ రోజుకు కూడా ఏపీ 1.5 టీఎంసీల నీళ్లు తీసుకుపోతున్నది. మన పంటలు ఏం కావాలె. మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటల పరిస్థితి ఏం కావాలి. సర్కారు నడుపుతున్నరా..? సర్కస్ నడుపుతున్నరా..? అని ధ్వజమెత్తారు.

కృష్ణా జలాల వినియోగంలో బీఆర్ఎస్ పాలనతో పోల్చితే కాంగ్రెస్ హయాంలో ఎవర్ లోయెస్ట్ వాడుకున్నం అని ఇప్పటికే అనేక సార్లు చెప్పినం. వరుసగా రెండు సంవత్సరాల్లో అతి తక్కువ కృష్ణా జలాలను వినియోగించి రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గురు దక్షిణ చెల్లిస్తున్నడు. ఈ ఏడాది 20 శాతం దాటలేదు. ముఖ్యమంత్రి వైఫల్యానికి ఇది నిదర్శనం . ముఖ్యమంత్రే ఈ రాష్ట్రం పాలిట శాపంగా తయారైండు. హక్కులు కాపాడాల్సిన ముఖ్యమంత్రి హక్కులను కాలరాస్తున్నడని అన్నారు.

**పాలన మీద పట్టు లేదు, పట్టి లేదు..**

పాలన మీద పట్టు లేదు, పట్టి లేదు.. రేవంత్ రెడ్డికి రెండు లేదన్నారు హరీష్ రావు. కేఆర్ఎంబీకి లేఖ రాసి మేం చెప్పిన ఏపీ నీటి వినియోగం వాస్తవం అని ఒప్పుకున్నారు.

ఏపీ అడ్డగోలుగా నీళ్లు వాడుతున్నది అడ్డుకోమని ఇప్పుడు లేఖ రాశారు. మేం ప్రశ్నించినప్పుడే మీరు నిద్ర లేచి బాధ్యతగా వ్యవహరించి ఉంటే తెలంగాణకు ఇంత నష్టం అవుతుండేనా..? అని హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నామమాత్రంగా లేఖ రాయడం తప్ప మీరు చేస్తున్నదేం లేదు. 664 టీఎంసీలు ఏపీ తీసుకుపోయిందని ఈఎన్సీ కేఆర్ఎంబీకి లేఖ రాస్తే, కేఆర్ఎంబీ రాసిన లేఖలో 555 టీఎంసీలు తీసుకుపోయిందని ప్రస్తావించింది. వంద టీఎంసీలు తక్కువ చేసి కేఆర్ఎంబీ చెబుతున్నది అంటే.. అడగాల్సిన రేవంత్ రెడ్డి అడగడు, హక్కులు కాపాడాల్సిన కేఆర్ఎంబీ ఏపీని ప్రశ్నించదు. బీజేపీ ప్రభుత్వం చేతిలో కేఆర్ఎంబీ ఉన్నది. రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేసీఆర్ మీద పడి ఏడ్వడం తప్పిదే..నీళ్ల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి ఎందుకు మాట్లాడరు..? కేఆర్ఎంబీని ఎందుకు నిలదీయరన్నారు.

**బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న బంధం ఏమిటి..?**

ఆర్ఆర్ టాక్స్ ఎక్కడ బయటకు వస్తదో, స్కాంలు ఎక్కడ బయట పడుతవో అని రేవంత్ మౌనంగా ఉంటరు..? బీజేపీ కూడా అట్లాగే మౌనంగా ఉంటది. బీజేపీ, కాంగ్రెస్ రెండూ కలిసి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని హరీష్ రావు ఆరోపించారు. అడ్డగోలుగా ఏపీకి నీళ్లు తరలిస్తూ తెలంగాణ రైతుల నోళ్లు కొడుతున్నరు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న బంధం ఏమిటి..? రేవంత్, కిషన్ రెడ్డి కలిసి తెలంగాణ గొంతు పిసుకుతారా..? చంద్రబాబు, రేవంత్ మధ్య ఫెవికాల్ బంధం ఉండొచ్చు కానీ రాష్ట్ర హక్కులను ఆంధ్రాకు ఎందుకు రాసిస్తున్నరని ప్రశ్నించిన హరీష్ రావు. బీజేపీ, కాంగ్రెస్ ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే స్పందించి ఏపీ నీళ్ల తరలింపును అడ్డుకోవాలని, క్యారీ ఫార్వర్డ్ విధానంలో పైనున్న శ్రీశైలంలో నీటిని ఆపి పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. త్వరలో కేఆర్ఎంబీ ఆఫీస్‌ను ముట్టడిస్తాం. కేంద్ర మంత్రిని కలుస్తాం. పార్లమెంట్ లో గట్టిగా లేవనెత్తుతాం. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు 16 మంది ఉండి తెలంగాణ హక్కులను కాపాడటంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. 19 ప్లేసుల్లో బీఆర్ఎస్ టెలిమెట్రీలు పెడితే.. మిగతా 9 ప్లేసుల్లో పెట్టడంలో కాంగ్రెస్ ఫెయిల్ అయ్యిందని హరీష్ రావు పేర్కొన్నారు.

# కొత్తజిల్లాల ఆశలపై నీళ్లు




**వరంగల్ :** తెలంగాణలో జిల్లాల పునర్విభజన, ప్రస్తుత జిల్లాల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కీలక వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోబోతోందనే ఉత్కంఠకు సీఎం తెరదించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న ఏ ఒక్క జిల్లాను కూడా రద్దు చేసే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా భూపాలపల్లి జిల్లా రద్దు అవుతుందనే ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, సెంటిమెంట్లు, ఆయన లక్కీ నంబర్ ఆధారంగానే జిల్లాల విభజన చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ విమర్శిస్తూ వస్తోంది. పరిపాలనా సౌలభ్యం కంటే రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా జిల్లాల ఏర్పాటు జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అయినప్పటికీ, ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఉన్న జిల్లాలను తొలగించడం కంటే, ఉన్నవాటిని పటిష్టం చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న సీఎం, అక్కడి బహిరంగ సభలో జిల్లా ఉనికిపై భరోసా ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎంతో గొప్ప చరిత్ర ఉందని, భూపాలపల్లి ఒక చిన్న కుగ్రామంగా ఉన్న దశ నుంచి నేడు మున్సిపాలిటీగా, జిల్లా కేంద్రంగా ఎదగడం వెనుక ఎందరో కృషి ఉందని రేవంత్ రెడ్డి కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు భూపాలపల్లిని మండల కేంద్రంగా మార్చడం ద్వారానే ఈ ప్రాంత అభివృద్ధికి బీజం పడిందని ఆయన గుర్తు చేశారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తికి పునాది ఇక్కడే పడిందని, ఈ ప్రాంత అభివృద్ధిలో సింగరేణి కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని ఆయన ప్రశంసించారు.జిల్లాల పునర్విభజన లేదా మార్పులపై భవిష్యత్తులో ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి వస్తే, అది ఏకపక్షంగా ఉండదని సీఎం తేల్చిచెప్పారు. ప్రజల అభిప్రాయాలను సేకరించిన తర్వాత, అసెంబ్లీలో సమగ్రంగా చర్చించి, ప్రతిపక్షాల సూచనలు తీసుకున్న తర్వాతే ముందుకెళ్తామని ప్రకటించారు. రహస్య నిర్ణయాలు లేదా రాజకీయ కుట్రలకు తమ ప్రభుత్వంలో తావులేదని ఆయన కుండబద్దలు కొట్టారు.ప్రభుత్వంపై బురదజల్లేందుకు కొంతమంది కావాలనే జిల్లాల రద్దుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం ఇలాంటి విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మెడికల్ బోర్డు విషయంలో కొందరు చేస్తున్న చిల్లర రాజకీయాలను తిప్పికొడతామని, కార్మికుల వల్లే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని ఆయన కృతజ్ఞత చాటుకున్నారు. అసత్య ప్రచారాలు చేసే వారిని మోకాళ్లపై కూర్చోబెడతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే శక్తులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో జిల్లాల భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధత వీడిపోయింది. పాలనలో పారదర్శకత, ప్రజాస్వామ్యబద్ధమైన చర్చల ద్వారానే ఏ నిర్ణయమైనా ఉంటుందని చెప్పడం ద్వారా ఆయన ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు. భూపాలపల్లి జిల్లా ఉనికిపై ఆయన ఇచ్చిన హామీ ఆ ప్రాంత ప్రజలకు పెద్ద ఊరటనిచ్చింది.

# తగలబడిందా... తగలబెట్టేరా

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో సంభవించిన భారీ అగ్నిప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ ప్రమాదంలో కీలకమైన కేసులకు సంబంధించిన ఆధారాలు, డిజిటల్ సాక్ష్యాలు అగ్నికి ఆహుతయినట్లుగా తెలుస్తోంది. సుమారు రెండు గంటల పాటు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఉదయం వేళ కార్యాలయం పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో, అకస్మాత్తుగా కంప్యూటర్ ల్యాబ్ విభాగం నుంచి మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు ఇతర విభాగాలకు వ్యాపించాయి. దట్టమైన పొగలు భవనం మొత్తాన్ని కమ్మేశాయి. ఈ ప్రమాద సమయంలో లోపల ఉన్న ఒక వ్యక్తికి గాయాలు కాగా, వెంటనే అప్రమత్తమైన సహచరులు బాధితుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద వార్త తెలియగానే డీసీపీ శిల్పవల్లి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అగ్నిమాపక యంత్రాలు మంటలను ఆర్పే ప్రక్రియను ఆమె స్వయంగా పర్యవేక్షించారు. ఫోరెన్సిక్ ల్యాబ్ వంటి అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే చోట




అగ్నిప్రమాదం జరగడంపై ఆమె అధికారులను ఆరా తీశారు. అసలు మంటలు ఎలా మొదలయ్యాయి? షార్ట్ సర్క్యూట్ కారణమా లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో ప్రాథమిక విచారణ చేపట్టారు.ఈ ప్రమాదంలో అత్యంత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే.. కంప్యూటర్ ల్యాబ్‌లో ఉన్న అనేక కీలకమైన కేసుల డేటా , భౌతిక పత్రాలు కాలి బూడిదయ్యాయి. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన పలు నేరాలకు సంబంధించిన డిజిటల్ సాక్ష్యాలు, ఫోరెన్సిక్ విశ్లేషణలు ఈ ల్యాబ్‌లోనే ఉన్నాయి. సాక్ష్యాలు బుగ్గిపాలు కావడంతో ఆయా కేసుల విచారణపై ఈ ప్రభావం పడే అవకాశం ఉందని న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా ఫోరెన్సిక్ కార్యాలయాల్లో ఫైర్ సేఫ్టీ వ్యవస్థలు పకడ్బందీగా ఉంటాయి. అలాంటిది కంప్యూటర్ ల్యాబ్‌లోనే మంటలు రావడం, కీలక పత్రాలు ఉన్న చోటే ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎవరైనా కావాలనే సాక్ష్యాలను రూపుమాపడానికి ఈ పని చేశారా? అనే కుట్ర కోణం పై పోలీసులు దృష్టి సారించారు. ల్యాబ్‌లోని సీసీటీవీ విజువల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు.క్లూస్ టీమ్ , ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్నారు. కంప్యూటర్లలోని హార్డ్ డిస్క్‌లు ఎంతవరకు దెబ్బతిన్నాయి, వాటి నుంచి డేటాను రికవరీ చేసే అవకాశం ఉందా అనే దానిపై ఐటీ నిపుణుల సలహాలు తీసుకుంటున్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫోరెన్సిక్ నివేదికలు తారుమారైతే నేరస్తులకు మేలు జరుగుతుందనే కోణంలో పోలీసులు అత్యంత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు.

## నేడే పుర పోరు

-మొదటిపేజీ తరువాయి

12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 22,519 మంది అభ్యర్థులు 29,742 నామినేషన్లు వేశారు. అయితే నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత 12,944 మంది బరిలో మిగిలారు. అందులో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది మున్సిపాల్టీలు రెండు కార్పొరేషన్లలో 14 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పన్నెండు మంది కాంగ్రెస్ ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు.

**అవసరమైతే మరుసటి రోజు రీ పోలింగ్**

ఎన్నికల కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు 16,031 బ్యాలెట్ బాక్సులు, 137 స్ట్రాంగ్‌రూమ్‌లు, 136 ఓట్ల లెక్కింపు కేంద్రాల్ని రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. ఎన్నికల నిర్వహణ కోసం742 మంది జోనల్ అధికారులు 279 ఫ్లయింగ్ స్క్వాడ్, 381 స్క్వాడ్‌బృందాలు, 1370 రిటర్నింగ్ అధికారులు, 1547 ఏఆర్ఓలు 9,560 పోలింగ్ అధికారులు, 31,428 మంది సిబ్బందిని నియమించి శిక్షణ ఇచ్చారు. పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల కోసం సుమారు 25 వేల మంది పోలీసులను సిద్ధం చేశారు. పోలీసులతో పాటు ఎక్సైజ్, అటవీశాఖ సిబ్బందిని భద్రత కోసం వినియోగిస్తున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. ఎక్కడైనా రీ పోలింగ్ అవసరమైతే మరుసటి రోజు నిర్వహిస్తారు.

ఈ నెల 13వ తేదీ ఉదయం 8 నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. మున్సిపాలిటీల ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నిక కోసం ఈ నెల14న నోటీసు జారీ చేస్తారు. 16న ఉదయం 11 గంటలకు మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లు కార్పొరేషన్లలో కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేస్తారు. అదే రోజు మధ్యాహ్నం పన్నెండున్నర గంటలకు మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నిక నిర్వహిస్తారు.

**ఓటరు స్లిప్ డౌన్‌లోడ్ ఇలా చేసుకోండి**

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కలిపి మొత్తం 52,17,413 ఓటర్లు వారి ఓటును వినియోగించుకోనున్నారు. రేపు పోలింగ్ కోసం 1,379 ఆర్‌వోలు, 41,773 పోలింగ్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. ఎస్ఈసీ వెబ్‌సైట్, [illegible] యాప్ ద్వారా ఓటరు స్లిప్ డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. పోలింగ్ ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన నంబర్ 9240021456 ను అధికారులు అందుబాటులోకి తెచ్చారు.

**కంట్రోల్‌రూమ్ నుంచి ప్రత్యక్ష పర్యవేక్షణ**

మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100శాతం వెబ్‌కాస్టింగ్ సౌకర్యం కల్పించామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. దీనివల్ల ప్రతి పోలింగ్ కేంద్రాన్ని కంట్రోల్ రూమ్ నుంచి ప్రత్యక్షంగా పర్యవేక్షించే అవకాశం ఉంటుందన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ హెచ్చరించారు. రాష్ట్ర బలగాలకు తోడు ఇతర రాష్ట్రాల నుంచి 3వేల మంది పోలీసులను కూడా భద్రత కోసం వినియోగించామని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుంది

-మొదటిపేజీ తరువాయి

పోస్తామన్నారు. తెలంగాణకు ప్రధాని మోదీ ఏమిచ్చారో చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్‌రెడ్డిదా..? లేక కిషన్‌రెడ్డిదా? అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు. 'మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుంది. ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఒక సీటు రాదని మాట్లాడారు. నా పేరు మార్చినా ఎన్ని మాట్లాడినా గెలిచేది బీజేపీనే. తల తోకా లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారు. రేవంత్ రెండేళ్లుగా మాటలతో గడిపారు. రేవంత్ ఏం చేస్తారో చేతల్లో చూపించాలి. ఇచ్చిన మాటపై నిలబడే శక్తి లేకపోతే రాజీనామా చేయాలి. రేవంత్ చేతగానితనాన్ని బీజేపీ పై రుద్దొద్దు. రేవంత్ ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలి' అని స్పష్టం చేశారు.

## పదవుల పండుగ!



-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే మున్సిపల్ ఎన్నికల కోడ్ రావడంతో పదవుల భర్తీకి బ్రేకులు పడ్డట్లు చెప్పుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులు భర్తీ చేస్తామని చెబుతున్నారట ప్రభుత్వ పెద్దలు.క్యాబినెట్ బెర్తుల కోసం హస్తం పార్టీలో హెవీ కాంపిటేషన్ ఉంది. సామాజిక వర్గాల వారీగా అమాత్య యోగం కోసం పోటీ పడుతున్నారు నేతలు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఇక రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి గట్టి పట్టుబడుతున్నారు.ఢిల్లీకి వెళ్లి పార్టీ అధిష్టానానికి విన్నవించుకున్నారు. ఇంతలో సీఎం రేవంత్ రెడ్డి పరిగి సభలో చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని మున్సిపల్ శాఖ మంత్రిని చేస్తానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్ ఫ్లోలో అలా మాట్లాడారా లేక రంజిత్‌రెడ్డిని మంత్రి చేయబోతున్నారా అనేది డిస్కషన్ పాయింట్‌గా మారింది.ఈ క్రమంలోనే వలస వచ్చిన నేతలకు కాకుండా..పార్టీలో ముందు నుంచి ఉన్నవారికి గతంలో హామీ ఇచ్చినవారికి అమాత్య పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు నేతలు. ఇక బీసీ వర్గం నుంచి కూడా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేరు ప్రధానంగా చర్చకు వస్తున్నా..విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వంటి వారు పోటీ పడుతున్నారు.ఎన్నికల కోడ్ ముగియగానే ప్రభుత్వం భర్తీ చేయాల్సిన కీలక పదవుల్లో మహిళా కమిషన్ ఒకటి. మహిళా కమిషన్ ఛైర్మన్‌తో పాటు సభ్యులుగా..కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కీలకంగా వ్యవహరించిన మహిళలకే అవకాశం ఇవ్వాలని హస్తం పార్టీ మహిళా నేతలు కోరుతున్నారు. అయితే ఈ పదవిని ప్రస్తుత జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఇవ్వబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది గ్రేటర్ మేయర్ విజయలక్ష్మి పదవీకాలం ముగుస్తుంది. ఆ త్వరాత ఎన్నికల కోడ్ ముగియగానే విజయలక్ష్మికి మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి కట్టబెట్టబోతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై మహిళా కాంగ్రెస్ నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతగానో కష్టపడిన తమను కాదని వేరే పార్టీలో పదవులు అనుభవించిన వారికి మహిళా కమిషన్ లాంటి కీలక పదవి ఇవ్వడం సరైన పద్ధతి కాదని పార్టీ పెద్దల దగ్గర గోడును వెళ్లబోసుకున్నారట.వాస్తవానికి ఇప్పటివరకు పనిచేసిన మహిళా కమిషన్ ఛైర్మన్ కేవలం ఏడాదిన్నర మాత్రమే పదవిలో కొనసాగారు. కమిషన్ పదవీకాలం ఐదేళ్లు కాగా.. మూడున్నరేళ్లు ఈ పదవిలో ఉన్న సునితా లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో రాజీనామా చేశారు. దీంతో మిగిలిన ఏడాదిన్నర కోసమే నేరెళ్ల శారదకు అవకాశం ఇచ్చారు. ఏడాదిన్నర కాలం కూడా సమర్థవంతంగా పనిచేశారన్న పేరు కూడా తెచ్చుకున్నారు. దీంతో ఆమెకు ఎక్స్‌టెన్షన్ ఖాయమనే అంతా భావించారు.అయితే కేకే కూతురు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి పదవీకాలం ఈ నెల ముగుస్తుండడంతో ఆమెకు మహిళా కమిషన్ ఛైర్మన్ పోస్టు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసమే ఇప్పటివరకు శారదకు ఎక్స్ టెన్షన్ ఇవ్వకుండా..కొత్త వారితో భర్తీ చేయకుండా ఆపారన్న టాక్ నడుస్తోంది. దీనిపై ఒరిజినల్ కాంగ్రెస్ మహిళా నేతల్లో అసహనం వ్యక్తం అవుతోంది.డిమాండ్లు, అభ్యంతరాలు, ఆశావహులు ఈక్వేషన్స్ ఎలా ఉన్నా..మార్చి ఫస్ట్ వీక్‌లో కాంగ్రెస్ పార్టీలో పదవుల పందేరం మాత్రం పక్కా అన్న టాక్ వినిపిస్తోంది. అయితే పదవుల పందేరంలో ఒరిజినల్ కాంగ్రెస్ వర్సెస్ కొత్త కాంగ్రెస్ నేతల్లో ఎవరి ఆశలు నెరవెరుతాయో చూడాలి మరి.

# కాంగ్రెస్ మాయలో పడొద్దు

కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోకండి..
హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌ను ఓడించాలి..
బీఆర్ఎస్ అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించాలి..
మరోసారి నమ్మితే గోసపడతారు..
మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** ప్రజలు బీఆర్ఎస్ నాయకత్వం పట్ల విశ్వాసంగా ఉన్నారని,మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ సత్తా చాటడం ఖాయమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో ఎటు చూసినా ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తామని సంతోషంగా తెలుపడం జరిగిందన్నారు.తిరిగి కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగనుందని వివరించారు.బుధవారం జరిగే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను మరి మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ. అబద్ధపు హామీలతో ప్రజలను వంచించి గద్దెను ఎక్కిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కోరారు.రేవంత్ పాలనలో కేసీఆర్ అమలు చేసిన పథకాలన్నీ బంద్ అయ్యాయని విమర్శించారు.ప్రజలు కాంగ్రెస్ మాయలో పడొద్దని,మరోసారి నమ్మితే గోసపడతారని అన్నారు. రెండున్నరేళ్లలో ప్రజా సంక్షేమానికి తూట్లు పొడవడం తప్ప రేవంత్ సర్కార్ చేసిందేమీ లేదని విమర్శించారు.భార్యకు బస్సు ఫ్రీ ఇచ్చి,భర్తకు డబుల్ టికెట్ ఇచ్చాడని అన్నారు.ఏం మంచి పని చేశారని కాంగ్రెస్ నాయకులు ఓట్లు వేయమని అడుగుతారని ప్రశ్నించారు.రేవంత్ నోటి వెంట బూతులు తప్ప మంచిమాటలు రావడం లేదని మండిపడ్డారు. రూ.4వేల పింఛన్ ఇవ్వలేదని ఒక్కొక్కరికీ రూ.52 వేలు బాకీ పడ్డారని అన్నారు. అవ్వాతాతలకు ఇవ్వాల్సిన బాకీ డబ్బులు రూ.52 వేలు ఇవ్వాలని నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్ హయాంలో బిడ్డ పుడితే రూ.13 వేలు ఇచ్చి అంబులెన్స్‌లో జాగ్రత్తగా ఇళ్ల వద్ద దించామని పేర్కొన్నారు.కల్యాణలక్ష్మీ కింద ఆడబిడ్డల పెళ్లి రూ.లక్ష ఇచ్చామని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తులం బంగారం ఇస్తానని చెప్పిందని ఇంతవరకూ ఇచ్చిండా అని ప్రశ్నించారు.ఏ ఒక్కరికైనా తులం బంగారం వచ్చిందా అని నిలదీశారు.మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓట్లు వేసి గోసపడదామా అని ప్రశ్నించారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో గొర్రె పిల్లల పథకం,చేప పిల్లల పథకం బంద్ అయ్యిందని చెప్పారు.కేసీఆర్ కిట్ బంద్..ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ అయ్యిందని అన్నారు. కేసీఆర్ పథకాలన్నింటినీ సీఎం రేవంత్ రెడ్డి బంద్ పెడుతున్నాడని తెలిపారు. అన్ని పథకాలు బంద్ పెట్టి గోసపెడుతున్న రేవంత్‌కు ఓట్లేద్దామా అని ప్రశ్నించారు. కాంగ్రెసోళ్లు బట్టేబాజ్ మాటలు మాట్లాడుతుండ్రు అని మండిపడ్డారు.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక స్పెషల్ ప్యాకేజీ తెచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.కేసీఆర్ హయాంలో మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి చేశారని గుర్తుచేశారు.బస్తీ దవాఖానాలు వీధిలైట్లు



రోడ్లు, పార్కులు ఏర్పాటు చేశామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం లాగుల తొండలు వదులుతా. పేగులు తీసి మెడలో వేసుకుంట..గుడ్లు పీకి గోటీలాడుతా అని అంటున్నారన్నారు.ఇలాంటి భాషనా ఓ ముఖ్యమంత్రి మాట్లాడేదని వెంకటేష్ మండిపడ్డారు. బీసీ ఎస్సీ ఎస్టీలు విద్యార్థులు ఉద్యోగులు,మహిళలను మోసం చేసిండని మాట్లాడారు.ఏ ఒక్కరినీ వదలకుండా అన్ని వర్గాలనూ మోసం చేసిండని మండిపడ్డారు. డిక్లరేషన్లు మరిచిపోయిండని..బూతుల డిక్లరేషన్లు చేసిండని తెలిపారు.ఈ బూతుల ముఖ్యమంత్రిని ఓటుతో గట్టి బుద్ధి చెప్పాలని సూచించారు.చెత్త మాటలు వద్దు..అభివృద్ధి కావాలంటూ ఓటుతో తెలియజెప్పాలన్నారు.11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను భారీ బంపర్ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ప్రజలను అభ్యర్థించారు.

## చిన్న పాటి గొడవ.. ఓ యువకుడిపై కత్తిపోట్లకు దారితీసింది..

యువకుడిని రిమాండ్ కు తరలించిన పోలీసులు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** నగర శివారుమైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కత్తి పోట్ల కలకలం రేపుతోంది.బస్తీలో చిన్న తగాదా యువకుడిపై కత్తిపోట్లకు దారితీసింది.ఏఎస్ఐ అబ్దుల్లా తెలిపిన వివరాల ప్రకారం..మహమ్మదీయ మజీద్ వద్ద నివాసముండే మహమ్మద్ ఉమర్ (22),అదే కాలనీలో నివాసం ఉండే మహమ్మద్ ఉమర్ (38)తో సోమవారం రాత్రి చిన్న గొడవ జరిగింది.గొడవ కారణంగా కోపం పెంచుకున్న యువకుడు ఉమర్ పై వెనకనుంచి కత్తితో దాడి చేశాడు. దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో వ్యక్తిని సైతం గాయాలయ్యాయి.వెంటనే స్పందించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.మహమ్మద్ ఉమర్ ఫిర్యాదు మేరకు మైలార్ దేవ్ పల్లి పోలీసులు ఉమర్ ను అరెస్టు చేసి కత్తిని స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు.

## అక్రమ బంగ్లాదేశీ,రోహింగ్యా వలసదారుల అంశంపై మూడు వారాల లోపు నివేదికను అందచేయాలి..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన తెలంగాణ హైకోర్టు



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న అక్రమ బంగ్లాదేశీ, రోహింగ్యా వలసదారుల అంశంపై మూడు వారాల లోపు సమగ్ర స్థితి నివేదికను దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు అడ్వకెట్ కాశీంశెట్టి కరుణాసాగర్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ నెం.4024 బై 2026 విచారణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు మంగళవారం ఆదేశించింది.ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు అడ్వకెట్ కాశీంశెట్టి కరుణాసాగర్ తన ప్రతినిధానంపై చర్యలు తీసుకోడంలో తెలంగాణ ప్రభుత్వంతో పాటు హైదరాబాద్,సైబరాబాద్ మరియు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్లు విఫలమయ్యారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా అడ్వకెట్ కాశీంశెట్టి కరుణాసాగర్ విడుదల ప్రెస్ నోట్ లో కేసు పూర్వాపరాలు వివరిస్తూ...పిటిషన్‌లో పునః,పునః ఫిర్యాదులు చేసినప్పటికీ అక్రమంగా రాష్ట్రంలో నివసిస్తున్న బంగ్లాదేశీ మరియు రోహింగ్యా వలసదారులను గుర్తించడం,ధృవీకరించడం లేదా అదుపులోకి తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. బంగ్లాదేశీ మరియు రోహింగ్యాల ఉనికి జాతీయ భద్రత,ప్రజాశాంతి మరియు జనాభా సమతుల్యతకు తీవ్రమైన ముప్పుగా మారిందని పిటిషనర్ అడ్వకెట్ కాశీంశెట్టి కరుణాసాగర్ వాదించారు.అక్రమ వలసదారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ 04జనవరి 2026న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారిక ప్రతినిధానం సమర్పించినప్పటికీ,ఎటువంటి చర్యలు తీసుకోలేదని,అందువల్లే హైకోర్టు అసాధారణ న్యాయ అధికారాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని అడ్వకెట్ కాశీంశెట్టి కరుణాసాగర్ తెలిపారు.ఈ అంశం యొక్క తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు,ప్రస్తుత పరిస్థితి మరియు ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై మూడు వారాలలోపు నివేదికను దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందని తెలంగాణ హైకోర్టు అడ్వకెట్ కాశీంశెట్టి కరుణాసాగర్ తెలిపారు.

## ఘనంగా గ్రేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుమారి అద్దేశి సదాలక్ష్మీ జన్మదిన వేడుకలు

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** గ్రేస్ స్వచంద సంస్థ అధ్యక్షురాలు,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుమారి అద్దేశి సదాలక్ష్మి జన్మదిన వేడుకలు శివరాంపల్లిలోని నైట్ షెల్టర్ లో ఘనంగా జరిగాయి.నైట్ సెంటర్ లో ఉంటున్న పేదలు సదాలక్ష్మి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రేస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు,బాల కార్మిక పునర్వాస విద్యార్థులు,టీచర్స్,గ్రేస్ పూర్వ సిబ్బంది సన్మానించారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతం... ఇక్కడ గ్రేస్ సంస్థలు విద్యార్థులుగా ఉండి ఎంతో ఉన్నత శిఖరాలను అందుకొని మీ ముందుకు రావడం ఎంతో




గర్వంగా ఉందన్నారు.విద్యార్థులు ఇంకా ఆర్థికంగా బలపడి అనేక సామాజిక కారుకానము చేయాలిని సదాలక్ష్మి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



వెంకటేష్,మరియమ్మ,ప్రవళిక, వినోద్,శ్రీనివాస్ రెడ్డి సంతే బాలరాజా బాషా,నవీన్, శ్రీపైయన్ యాదర్ శ్రీకాంత భాగ్యలక్ష్మి,తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి మీరు ఓటు వేయండి.. పదిమందితో వేయించండి

**వనపర్తి :** ప్రస్తుతం జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రతి ఒక్కరు ఓటు వేసి, మరో 10 మందితో ఓటు వేయించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సతీమణి శారద రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి పట్టణంలోని 31వ వార్డులో ఆమె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి విజయలక్ష్మి రాధాకృష్ణ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.ఇంటింటి ప్రచారానికి వెళ్లిన శారద రెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు.నుదటన తిలకం దిద్ది శాలువాలతో సత్కరించి తప్పకుండా హస్తం గుర్తుకే తమ ఓటు వేస్తామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలల ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి మహిళలకు వెన్నుదన్నుగా నిలిచిందన్నారు.మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇల్లు.మహిళా పేరున్నే రేషన్ కార్డులుమహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం.మహిళలకు వడ్డీ లేని రుణాలు. గ్రామాలలో, మండలలలోజిల్లా కేంద్రంలోనూ మహిళా సమైక్యలకు నూతన భవనాల నిర్మాణాలు.క్యాంటీన్ లో ఏర్పాటు.డీజిల్ బంకులు ఏర్పాటు.పాఠశాల విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు తయారీని మహిళలకు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన




రెండు సంవత్సరాల లోనే వనపర్తి పట్టణం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని ఆమె చెప్పారు.రానున్న కాలంలోనూ వనపర్తి అన్ని రంగాలలో ముందు ఉండాలంటే మనం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను తప్పకుండా గెలిపించాలని ఆమె సూచించారు.31 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన విజయలక్ష్మి ని కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డులోని అన్ని సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని శారదా రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు పటిష్టమైన భారీ పోలీసు భద్రత

**వనపర్తి :** జిల్లాలోని 5- మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్నాయని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అత్యంత పటిష్టమైన భద్రత ప్రణాళికను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, , తెలిపారు. వనపర్తి ఫిబ్రవరి-10: అదనపు ఎస్పీ, డిస్పీలు ప్రత్యేక పోలీసు బృందాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయని. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛయుత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవా లని, ఆయా మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుంది ఆమె అన్నారు. 5-మున్సిపాలిటీలలో 80-వార్డులకు గానూ 191-కేంద్రాలు, జరుగనున్నాయని అన్నారు. ఇందులో 67-సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్ గుర్తించి ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల భద్రత అనేది సమష్టి బాధ్యతని విధుల్లో ఉన్న సిబ్బంది ప్రతి నిమిషం జిల్లావ్యాప్తంగా పోలీసుల కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా 1000 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పూర్తి రక్షణతో పాటు 163 ఃఔెూ (144 సెక్షన్) ను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.పోలింగ్ రోజు ఎన్నికల సరళి కై జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎలక్షన్ సెల్ ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా బృందాలు, మొబైల్ పెట్రోలింగ్, చెక్‌పోస్టులు నిరంతరం పనిచేస్తున్నాయి, శాంతియుత ఎన్నికలు భద్రమైన ప్రజాస్వామ్యం లక్ష్యంగా పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ గారు తెలిపారు.

# ఘనంగా పోతుగంటి సుధాకర్ సునీత,ల 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు




**శంషాబాద్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** శంషాబాద్ సిద్ధాంతికి చెందిన పోతుగంటి సుధాకర్ - సునీత,ల 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు శంషాబాద్ గోల్డెన్ ఫామ్ హౌస్ లో ఘనంగా జరిగాయి.కుటుంబ సభ్యులు, బంధువులు స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధు వరులను ఆశీర్వదించారు. 25సంవత్సరాలు తరువాత పెళ్లి చేసుకున్నట్లు ఎంతో వైభవముగా వివాహ వార్షికోత్సవం చేసుకోవడం సంతోషకరమని పలువురు గుర్తు చేశారు.ఈ సందర్భంగా పాస్టర్ అఖిల్,పాస్టర్ సుశాంక్,లు బైబిల్ సందేశాలను అందచేశారు.దేవుడు పోతుగంటి సుధాకర్,సునీత,లకు మంచి ఆరోగ్యం ఇవ్వాలని ప్రార్థించారు. కార్యక్రమంలో పోతుగంటి సుధాకర్,సునీత,ల కుమారులు అఖిల్,బన్నీ,కుమార్తె అంజలి,లతో పాటు వివిధ పార్టీల నాయకులు,బంధువులు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మదిలేటి మాదిగ,డాక్టర్ ఎన్.పి.రవికుమార్, సీనియర్ జర్నలిస్ట్ అప్పారెడ్డిగూడెం భీమయ్య, మాధవి,ఎ.మహేందర్,మనస్విన్,బూర్గుల రాజ్, గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక..



**బెల్లంపల్లి,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** ఈనెల 13వ తేదీన మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో బెల్లంపల్లికి చెందిన తమ విద్యార్థులు ఎంపికైనట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ కోచ్ సల్పల సంతోష్ తెలిపారు.కే.దీక్ష,యు.సాయి యశ్వంత్ ఎం.సహస్య,ఎండి.గౌసుద్దీన్ కే.సహస్ర బి.విష్ణువర్ధన్ ఈనెల 6వ తేదీన బెల్లంపల్లి జనరల్ వెల్ఫేర్ కాలేజీ క్రీడా మైదానంలో జరిగిన చీఫ్ మినిస్టర్ కప్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని ఆయన తెలిపారు.తమ అసోసియేషన్ క్రీడలకు పెద్దపీట వేస్తుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మక్తల్లో మహదేవప్ప ఆత్మహత్యకు కారణం ఆమంత్రి బెదిరింపులే..

**నిష్పక్షపాత విచారణ జరిపి దోషులను శిక్షించాలని బీజేపీ డిమాండ్.**



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు ముందు మక్తల్లో బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్యకు కాంగ్రెస్ అహంకారపూరిత రాజకీయాలు మంత్రి బెదిరింపులే కారణమని నాంపల్లి నియోజక వర్గం,గుడిమల్కాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు దేవర వంశి పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేవర వంశి మాట్లాడుతూ. అధికార కాంగ్రెస్ పార్టీ తాము ఓడిపోతామనే భయంతో అహంకారపూరిత రాజకీయాలు అధికార కాంగ్రెస్ పార్టీ మాఫియా బెదిరింపుల వల్లే, అరాచకాలు తట్టుకోలేక మహదేవప్ప ప్రాణాలు విడిచాడని ఆవేదన వ్యక్తం చేశారు.మహదేవప్ప మరణం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేస్తూ,అతని కుటుంబానికి సంతాపం తెలిపారు.మంత్రి వాకిటి శ్రీహరి ఆయన అనుచరుల వేధింపుల వల్లే మహదేవప్ప ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు.దీనిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.మంత్రి శ్రీహరిని వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించి అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.మహదేవప్ప కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని అయన స్పష్టం చేశారు.

# ఎల్లమ్మ ఆలయానికి10కెవి సింగల్ పేస్ బుడ్డి ఏర్పాటు



**నిజాంపేట,ఫిబ్రవరి10(సూర్యరేఖ)**మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కరెంటు సమస్య ఉందని విద్యుత్ ఏఈ గణేష్ దృష్టికి గౌడ సంఘ సభ్యులు తీసుకెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి ఎల్లమ్మ ఆలయానికి10 కేవి సింగల్ ఫేస్ బుడ్డిని కేటాయించారు.మంగళవారం నందిగామ లైన్మెన్ దేవుని రాజేష్ ఆధ్వర్యంలో సింగల్ ఫేస్ బుడ్డికి కరెంట్ సప్లైను ప్రారంభించారు. ఆలయానికి నిరంతరం కరెంట్ సరఫరా ఉండేందుకు కృషి చేసిన విద్యుత్ ఏఈ గణేష్,కు గౌడ సంఘ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో ఆలయం వద్ద సింగల్ ఫేస్ కరెంటు ఉండేది కాదని, కరెంటులేక ఎన్నో కష్టాలు అనుభవించామని, కరెంటు కష్టాలు తీర్చిన విద్యుత్ శాఖ అధికారులకు గౌడ కులస్తులు రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు బజార్ సిద్ధ గౌడ్,జీడి చిన్న అంజాగౌడ్,జీడి చంద్రకాంత్ గౌడ్,వీరగాని శ్రీనివాస్ గౌడ్,నవీన్ గౌడ్,బజార్ రంజిత్ గౌడ్, ప్రణయ్ గౌడ్,తదితరులు ఉన్నారు.

# మురుగు కాలువలు మంచినీటి సమస్యలు పరిష్కరిస్తాం




**ధన్వాడ,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** ధన్వాడలో నెల కొన్న పలు సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తామని సర్పంచ్ జ్యోతి రామచంద్రయ్య అన్నారు మంగళవారం ధన్వాడ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులతో పాటు గ్రామస్తులు పలు సమస్యలను గ్రామ సభలో ఏకరువు పెట్టారు.ప్రస్తుతం నిధులు మంజూరు ఆయన వెంబడి గ్రామంలో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ నిర్మాణ పనులు చేపడతామన్నారు.అత్యవసర పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తామని సర్పంచ్ చెప్పుకొచ్చారు.మహిళలకు మూత్రశాలలు ఇబ్బందులు లేకుండా నిర్మాణ పనులను చేపడతామన్నారు.ప్రస్తుతం ధనవాడ పంచాయతీకి 13లక్షల 50 వేల రూపాయలు15 ఫైనాన్స్ కింద నిధులు మంజూరు కావడం జరిగిందని,ఈ నిధులను 2022-23 ఏడాదిలో చేపట్టిన పలు పనులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని,గ్రామ సభలో తీర్మానం చేయడం జరిగింది.ఈ సమావేశం ఉపసర్పంచ్ వార్డు సభ్యులు,గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు,బిల్ కలెక్టర్ బాలకృష్ణ,తో పాటుగా పలువురు పాల్గొన్నారు.ద

# రామంతపూర్ డివిజన్ లో రూ.110 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి

**కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు**



**ఉప్పల్,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** డివిజన్ పరిధిలోని కాలనీలో బస్తీల్లో గడిచిన ఐదేళ్ల కాలంలో వివిధ ప్రభుత్వ విభాగాల నుంచి మంజూరైన సుమారు 110 కోట్ల నిధుల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసినట్టు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు వెల్లడించారు. కార్పొరేటర్ గా మంగళవారం చివరి రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ. అధికారులు,ఎంపీ,ఎమ్మెల్యే సహకారంతో డివిజన్లో తాగునీరు,డ్రైనేజీ,రోడ్లు, వర్షానిటి కాలువలు కల్వర్టులు,వీధి స్తంభాలు, విద్యుత్ దీపాలు,కమ్యూనిటీ హాల్ లో అభివృద్ధి, ఓపెన్ జిమ్ ఏర్పాటు,తదితర అభివృద్ధి పనులను పూర్తి చేసినట్టు ఆమె స్పష్టం చేశారు.ముఖ్యంగా బాగాయత్ బస్తీలో మెరుగైన మౌలిక సౌకర్యాలు కల్పించడంతోపాటు ఇందిరానగర్ మెట్ల వీధిలో డ్రైనేజీ పైప్లైన్,సిసి రోడ్లు,ప్రగతినగర్లో అప్రోచ్ రోడ్డు తిమ్ పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.తనకు పదవి లేకపోయినా ప్రజల మధ్య ఉంటూ వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అదేవిధంగా గడచిన ఐదేళ్లలో తనకు సహకారం అందించిన అధికారులు, డివిజన్ ప్రజలు,సంక్షేమ సంఘం ప్రతినిధులు బిజెపి నాయకులు కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయండి..

**మెదక్ జిల్లా సీఐటీయు కోశాధికారి కె.నర్సమ్మ**




**కొల్చారం,ఫిబ్రవరి10 (సూర్యరేఖ)** ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ పిలుపునిచ్చారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం వాటి స్థానంలో 4 లేబర్ కోడులను అమల్లోకి తెచ్చిందన్నారు. లేబర్ కోడులను రద్దు చేయాలని ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని విత్తన సవరణ చట్టం రద్దుచేయాలని,విద్యుత్ సవరణ బిల్లును ఆమోదం చేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె జరుగుతుందని అన్నారు. మండలంలోని కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## కాసింపూర్ లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్..



**నిజాంపేట,ఫిబ్రవరి10(సూర్యరేఖ)**మండల పరిధిలోని కాసింపూర్ తాండ గ్రామంలో గ్రామ సర్పంచ్ లౌద్య రామచందర్ నాయక్, గ్రామానికి ఆయన తన సొంత ఖర్చులతో సిసి కెమెరాలను ఏర్పాటుచేసి తన ఉదారత చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామంలో సీసీ కెమెరాలు ఉన్నట్లయితే దొంగతనాల నివారణకు ఇవి ఎంతో తోడ్పడుతాయని అన్నారు.చిన్న వయస్సులో పెద్ద బాధ్యత అప్పగించిన గ్రామ ప్రజలకు గ్రామాన్ని గ్రామాభివృద్ధి చేస్తూ గ్రామస్తుల రుణం తీర్చుకుంటానని తెలిపారు.గ్రామంలోని ప్రజలు కూడా గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్,వార్డు సభ్యురాలు ధరావత్ జ్యోతి,పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్,గ్రామస్తులు గణేష్,బాల్య తదితరులు పాల్గొన్నారు.

## పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న కార్పొరేటర్ శాంతిసాజన్ శేఖర్,కు బీఆర్ఎస్ నేతల ఘన సత్కారం..

**జిహెచ్ఎంసి సిబ్బందిని సత్కరించి చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్**





**ఉప్పల్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** నాచారం కార్పొరేటర్ గా శాంతిసాయి జన్ శేఖర్ పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మంగళవారం నాచారం సికె గార్డెన్,లో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్ శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.పది సంవత్సరాలుగా కార్పొరేటర్ గా తమ బాధ్యతలు నిర్వహించడంలో ఎంతగానో సహకరించిన జిహెచ్ఎంసి సిబ్బందికి కార్పొరేటర్ శాలువాలతో సత్కరించి మహిళా సిబ్బందికి చీరలు అలాగే మిగతా సిబ్బందికి బట్టలు పెట్టి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా శాంతిసాయి జన్ శేకర్ మాట్లాడుతూ...పది సంవత్సరాలుగా ఆదరించిన నాచారం డివిజన్ ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. పదవి లేకపోయినా ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటు పడతానని పేర్కొన్నారు.ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

**ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి..**

రోడ్డు దాటుతున్న వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఎస్సై సుమన్ తెలిపిన వివరాల ప్రకారం...హైదర్ గూడలో నివాసం ఉండే సురేందర్ (46)క్యాటరింగ్ బాయ్ గా పనిచేస్తున్నాడు.ఈనెల తొమ్మిదో తేదీన బేగంబజార్ లో జరిగిన ఓశుభకార్యానికి వెళ్లిన సురేందర్ పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వస్తున్నాడు.హైదర్ గూడ పిల్లర్ నెంబర్ 153వద్ద రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం అతివేగంగా వచ్చి సురేందర్ ను ఢీకొట్టింది.దీంతో సురేందర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సురేందర్ ను చికిత్స నిమిత్తం ఉస్మానియాకు తరలించారు.చికిత్స పొందుతూ సురేందర్ పదో తేదీ ఉదయం మృతి చెందాడు.సురేందర్ కుమారుడు రోహిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# దేశాయి బ్రదర్స్ లిమిటెడ్ యజమాని నితిన్ బాయ్ దేశాయ్ కి ఘన నివాళులు





**నిజాంపేట,ఫిబ్రవరి10(సూర్యరేఖ)**మండల కేంద్రంలో దేశాయ్ బ్రదర్స్ లిమిటెడ్ యజమాని నితిన్ బాయ్ దేశాయి ఈనెల 8న మృతిచెందినందుకు నిజాంపేట దేశాయ్ బ్రదర్స్ బీడీ కంపెనీ మేనేజర్ భరత్ భాయ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ కర్ణాటక, మహారాష్ట్ర,పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో దేశాయ్ బ్రదర్స్ లిమిటెడ్ బీడీ కంపెనీ ద్వారా లక్షలాది మందికి ఉపాధి కల్పించిన దేశాయి కంపెనీ యాజమాని నితిన్ బాయ్ మరణం జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. వారు స్థాపించిన దేశాయి బ్రదర్స్ లిమిటెడ్ బీడీ కంపెనీలో ఎంతోమందికి జీవనోపాధి కల్పించిన ఆయనకు ఆత్మకు శాంతి చేకూరాలని ఆభగవంతుని మనస్పూర్తిగా కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేశాయి బ్రదర్స్ లిమిటెడ్ గుజరాతి స్టాఫ్ టేకు దారులు బీడీ ప్యాకర్స్ చేకర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమమే మా లక్ష్యం..క్రీడాకారులకు ప్రోత్సాహం

**మైదానాల అభివృద్ధి పెద్దపీట..మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**ఉప్పల్ నియోజకవర్గంలో రూ.115.85 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు అభివృద్ధి పనులకు భూమి పూజలు**






**ఉప్పల్,ఫిబ్రవరి10 (సూర్యరేఖ)**దరాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టుగా చెప్పారు.క్రీడలను అభివృద్ధి పరుస్తూ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో రూ.115.85 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్ శ్రీలత,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఇప్పటికే రూ.వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఉప్పల్ నల్ల చెరువును రూ.20 కోట్లతో అభివృద్ధి,సుందరీకరణ పనులను చేపట్టినట్లుగా చెప్పారు. ఇదే నియోజక వర్గంలో క్రీడా మైదానాల అభివృద్ధికి సుమారు రూ.30కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ లను ఏర్పాటు చేస్తున్నట్టుగా చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి,స్వర్ణరాజు శివమణి,బొంతు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

**-ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు చేసిన శంకుస్థాపన వివరాలు..**

కాప్రా డివిజన్ లో రూ.5 కోట్లతో సాయిబాబానగర్ (హిందూ,ముస్లిం, క్రిస్టియన్) సమాధి స్థలాలు, ఎల్లారెడ్డిగూడ సమాధి స్థలం, వంపుగూడ (హిందూ, ముస్లిం)సమాధి స్థలాలు అమ్ముగూడ సమాధి స్థలంలలో మౌలిక పౌర సదుపాయాల కల్పన, రూ.17.80 కోట్లతో గెలిలియోనగర్ లో క్రీడా మైదానం అభివృద్ధి వల్వార్ నగర్ &కందిగూడ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లు, వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్లు,వర్షపు నీటి తరలింపు పైపులైన్ల పనులు,చర్లపల్లి డివిజన్ లో రూ.3.75 కోట్లతో డీమార్ట్ రోడ్ మీదుగా పోచమ్మ ఆలయం వరకు,అక్కడి నుంచి కృష్ణారెడ్డినగర్ ఆర్చ్ వరకు రసీసీ బాక్స్ డ్రెయిన్ నిర్మాణం,రూ.2.85లక్షలతో సాయినగర్ ఆర్చ్ నుంచి టిఫర్ కంపౌండ్ వాల్ &కృష్ణారెడ్డినగర్ రోడ్ నెం.1,2 వరకు ఆర్సిసి.బాక్స్ డ్రెయిన్ నిర్మాణం,రూ.3.13 కోట్లతో శ్రీసాయి వెంకట్ ఎన్‌క్లేవ్ శివసాయినగర్, శ్రీనివాస ఎన్‌క్లేవ్,విఎన్ రెడ్డినగర్,సుబోధయకాలనీ, నాగార్జుననగర్ సోనియాగాంధీనగర్,వైష్ణవి ఎన్‌క్లేవ్, సాయికృష్ణనగర్ ఇందిరానగర్,నెహ్రూనగర్ లలో సీసీ రోడ్ల నిర్మాణం,రూ.1.26కోట్లతో జేఎన్ఆర్ అపార్ట్‌మెంట్స్ నుంచి శివసాయిగార్డెన్స్ వరకు 600 మిమీ వ్యాసం గల రసీసీ ఎన్.పి3 పైపు డ్రెయిన్ నిర్మాణం,రూ.5.50 కోట్లతో చిన్న చర్లపల్లి వార్డు నెం.03లో హిందూ ముస్లిం క్రిస్టియన్ సమాధి స్థలాల మోడల్ గ్రేవ్‌యార్డ్ అభివృద్ధి,రూ.2.87కోట్లతో లోకమాత కాలనీ విద్యామారుతికాలనీ,ఐజి కాలనీ, శివసాయినగర్ అంబేద్కర్ నగర్,జ్యోతినగర్, మధుసూదన్ రెడ్డి నగర్‌లలో సీసీ రోడ్ల నిర్మాణం మీర్‌పేట్ హెచ్ బికాలనీ డివిజన్ లో రూ.9కోట్లతో బండబావి వద్ద వన్-స్టాప్(మల్టీఫర్పస్)ఇండోర్ & అవుట్‌డోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం,ఉప్పల్ డివిజన్ లో రూ.2 కోట్లతో ఉప్పల్‌లో జెడ్పి హెచ్ ఎస్ భవనం నిర్మాణం &ఎమ్.ఆర్.పి.ఎస్ ఉప్పల్‌లో మరుగుదొడ్ల నిర్మాణం,రూ.8 లక్షతో ఉప్పల్ కూరగాయల మార్కెట్ వద్ద ఆర్ ఓ.వాటర్ ప్లాంట్ ఏర్పాటు,రూ.12.61 కోట్లతో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి రామంతాపూర్ చెరువు వరకు వర్షపు నీటి కాలువ,రూ.22.38 కోట్లతో నాచారం హెచ్ఎంటీనగర్ (పెద్ద చెరువు)నుంచి ఉప్పల్ నల్ల చెరువు వరకు సీవరేజ్ వాటర్ డ్రైన్ నిర్మాణం రూ.10.2 కోట్లతో ఉప్పల్ లో వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్న సీసీ రోడ్ల మరమ్మత్తులు &బాక్స్ డ్రెయిన్ల నిర్మాణం,రూ.3.10కోట్లతో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఅవుట్‌లో సామాజిక మౌలిక సదుపాయాలు,ఖాళీ స్థలాల రక్షణకు కంపౌండ్ వాల్ నిర్మాణం,రూ.6 కోట్లతో ఉప్పల్ లో పార్కుల అభివృద్ధి,కంపౌండ్ వాల్,పిల్లల ఆట పరికరాలు, ఓపెన్ జిమ్,వాచ్‌మన్ రూమ్ టాయిలెట్లు,నీటి సరఫరా సుందరీకరణ,తదితర పనులు,రూ.8.50 కోట్లతో ఉప్పల్ భగాయత్ హెచ్ ఎండిఏ.లేఅవుట్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ హాల్ నిర్మాణం తైత అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్ కు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబును సత్కరించిన ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు

**ఉప్పల్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి రామంతపూర్(కాంటెస్టెడ్ కార్పొరేటర్)కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు,గ్రేటర్ హైదరాబాద్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు



## నాచారం డివిజన్ అభివృద్ధికి చివరి స్టాండింగ్ కమిటీలో రూ.5.90 కోట్లు మంజూరు..




**ఉప్పల్,ఫిబ్రవరి10 (సూర్యరేఖ)**జిహెచ్ఎంసి చివరి స్టాండింగ్ కమిటీలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అభ్యర్థన మేరకు నాచారం డివిజన్ లోని హిందూ స్మశాన వాటికను వైకుంఠధామముగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ తెలిపారు. రూ.2.90కోట్లు, అలాగే రైతు బజార్లోని ఖాళీ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కొరకు రూ.3 కోట్లు, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీలో శాంక్షన్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ చివరి స్టాండింగ్ కమిటీలో ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు ఐదు కోట్ల 90 లక్షలు మంజూరు చేసిన కమిషనర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి,లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి..




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి10 (సూర్యరేఖ)** ద్విచక్ర వాహనం ఢీకొని గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సుమన్ తెలిపిన వివరాల మేరకు.. హైదర్ గూడలో నివాసం ఉండే సురేందర్ (46)క్యాటరింగ్ బాయ్ గా పనిచేస్తున్నాడు. ఈనెల తొమ్మిదో తేదీన బేగంబజార్ లో జరిగిన ఓశుభకార్యానికి వెళ్లిన సురేందర్ పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వస్తున్నాడు. హైదర్ గూడ పిల్లర్ నెంబర్ 153వద్ద రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం అతివేగంగా వచ్చి సురేందర్ ను ఢీకొట్టింది. దీంతో సురేందర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సురేందర్ ను చికిత్స నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. చికిత్స పొందుతూ సురేందర్ పదో తేదీ ఉదయం మృతి చెందాడు. సురేందర్ కుమారుడు రోహిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామ అభివృద్ధి ప్రత్యేక ధ్యేయం..

**సర్పంచ్ దేవన్నగారి శేఖర్**



**కొల్చారం,ఫిబ్రవరి10(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దేవన్నగారి శేఖర్ తోపాటు గ్రామ వార్డు మెంబర్లు కొల్చారం గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా గ్రామంలో ఎటువంటి సమస్యలు లేకుండా ముందుకు వెళ్దామని ఒక ప్రకటనలో తెలిపారు. కొల్చారంలోని వీరభద్ర కాలనీ సాకలి మంగలి వాడల్లో నూతనంగా బోరు మోటార్లను కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. కొల్చారం గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవన్నగారి శేఖర్,ఉప సర్పంచ్ రాణిగోపి వార్డు మెంబర్స్ కృష్ణ,అంజనిపుత్ర వనమాల శ్రీధర్,డాక్టర్ బాలరాజు దేవన్నగారి ప్రశాంత్ సంతోష్ సిద్దు రాజంగారి సురేష్,అలీ ఆకుల సిద్ధరాములు స్వామి తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆదర్శ కార్ షోరూం సర్వీసింగ్ సెంటర్లో అగ్నిప్రమాదం..మూడు వాహనాలు దగ్ధం

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** ఉప్పరపల్లిలోని ఆదర్శ మారుతి సుజుకి కారు సర్వీసింగ్ సెంటర్లో మంగళవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది.ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.సర్వీసింగ్ సెంటర్లోని స్క్రాప్ గోడౌన్ లో మంటలు చేలరేగి మూడు కార్లు దగ్ధమయ్యాయి.అధికారులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఉప్పర్ పల్లి 185 పిల్లర్ నెంబర్ వద్ద అన్న ఆదర్శమారుతి సుజుకి కారు సర్వీసింగ్ సెంటర్లో తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.పరిసర ప్రాంతాల్లో మంటలు వ్యాపించడంతో,వెంటనే హ్యాపీ హోమ్స్ అపార్ట్మెంట్ వాసులు ప్రమాదాన్ని గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైరింజన్ల సహాయంతో మంటలను పూర్తిగా అదుపులోకి





తెచ్చారు.ప్రమాద సమయంలో సర్వీసింగ్ సెంటర్లో సుమారు 50కి పైగా వాహనాలు ఉన్నాయి.ఈ ప్రమాదంలో మూడు కార్లు దగ్ధం అయ్యాయని, ప్రమాదం జరిగిన సమయంలో సర్వీస్ సెంటర్ లో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది.ఈ ప్రమాదం షోరూం వెనక భాగంలో స్క్రాప్ గోదాంలో నిల్వ ఉంచిన ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.షోరూం నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే అగ్నిప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపించారు.అయితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎవరో నిప్పంటించారని షోరూం నిర్వాహకులు చెబుతున్నారు.కేసునమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా ఘటన ఎలా జరిగింది.ఉద్దేశపూర్వకంగా ఎవరైనా చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# చిల్కానగర్ డివిజన్ లో 5సంవత్సరాల కాలంలో రూ.126 కోట్లతో అభివృద్ధి







**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**
**రూ.4.48 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**
**ఎమ్మెల్యే బండారి కార్పోరేటర్ బన్నాల గీత ప్రవీణ్**

**ఉప్పల్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలు బస్తీల్లో మంగళవారం రూ.4.48 కోట్ల 50 వేలతో చేపట్టే అభివృద్ధి పనులు సీసీ రోడ్లు,నూతన స్టార్మ్ వాటర్ డ్రైన్ ట్రంక్ లైన్ ఏర్పాటు,కమ్యూనిటీ హాల్,ల శంకుస్థాపనకు ముఖ్యఅతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్,తో కలిసి శంకుస్థాపన చేశారు.రూ.26.75 లక్షలతో అంబేద్కర్ నగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం రూ.20 లక్షలతో బీరప్పగడ్డ ఆలయం ఎదురుగా భాస్కర్ ఇంటి నుండి రామాలయం వరకు సిసి రోడ్ నిర్మాణం,రూ.11లక్షలతో బీరప్పగడ్డ బ్యాలెన్స్ కమ్యూనిటీ హాల్,తో పాటు సాయిరామ్ నగర్ కాలనీ,చిలుక నగర్ ఆదర్శనగర్ ప్రశాంత్ నగర్, అజ్మత్ నగర్ తదితర ప్రాంతాల్లో శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...చిల్కానగర్ డివిజన్లో గత ఐదు సంవత్సరాలలో 126 కోట్లతో చిల్కానగర్ డివిజన్ లో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, నియోజకవర్గంలోనే అత్యధికంగా చిల్కానగర్ డివిజన్ కి నిధులు తేవడం జరిగిందని కార్పొరేటర్ గీతా అనునిత్యం ప్రజలతో మమేకమై డివిజన్ లో ప్రజల సమస్యలను ఒక ప్రణాళిక బద్ధంగా చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని అభినందించారు.అనంతరం కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...డివిజన్లో స్టార్మ్ వాటర్ డ్రైన్లు,సీసీ రోడ్లు,బీటీ రోడ్లు,డ్రైనేజ్ పైప్‌లైన్లు, వాటర్ పైప్లైన్లు,కమ్యూనిటీ హాల్,ల నిర్మాణం పార్కుల అభివృద్ధి,పార్కులలో ఓపెన్ జిమ్ము ప్లేట్మెం ట్లు,లాంటి అన్ని అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని అన్నారు.చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి కి పెద్ద ఎత్తున నిధుల సేకరణలో సహకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చిల్కానగర్ డివిజన్లోని ప్రజలకు ఎలక్షన్ సమయం లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగామని అన్నారు డివిజన్ లో సుమా రు రూ.126 కోట్లతో 90 శాతం పనులు పూర్తి చేసామని,మిగతా10 శాతం పనులు కూడా ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తామని అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలు కాలంలో చిలికానగర్ డివిజన్ ప్రజలు నన్ను ఒక సొంత సోదరి లాగా ఆప్యాయంగా చూసుకున్నారన్నారు. డివిజన్లోని సమస్యలను నా వద్దకు తీసుకువస్తే ఒక ప్రణాళిక బద్ధంగా పూర్తి చేశానని,చిల్కానగర్ డివిజన్ ప్రజలు నాపై నమ్మకంతో నన్ను కార్పొరేటర్ గా అవకాశం కల్పించిన డివిజన్ ప్రజలు,బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మా వెంట ఉంటూ పార్టీ బలోపేతానికి,డివిజన్ అభివృద్ధికి మాకు బలంగా మాకు తోడుగా నిలిచిన ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు జీవిత కాలం ఉన్నంతవరకు రుణపడి ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,కాలనీ అధ్యక్ష కార్యదర్శులు,వారి కమిటీ సభ్యులు,కాలనీ మహిళలు,బస్తీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జి.ఎం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారిచే పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**శివంపేట,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని పెద్దగొట్టిముక్కుల, చిన్నగొట్టి ముక్కుల గోమారం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మరియు కేజీబీవీ శివంపేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడానికి ఉపయోగపడే స్టడీ మెటీరియల్,ను మండల విద్యాధికారి బుచ్చానాయక్,జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్,రక్ష ఏఎస్ఓ చరణ్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించడం జరిగింది.శివంపేట మండల విద్యాధికారి బుచ్చ నాయక్ గత ఏడాది మాదిరి గానే ఈ ఏడాది కూడా పదవ తరగతిలో అత్యధిక మార్కులు,అధిక ఉత్తీర్ణతా శాతం సాధించి జిల్లాలోనే శివంపేట మండలంను ప్రథమ స్థానంలో ఉంచాలని, జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు అందించిన స్టడీ మెటీరియల్ అధిక మార్కులు సాధించడానికి చాలా బాగా ఉపయోగపడుతుందని అన్నారు. జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ...గ్రామీణ,పేద విద్యార్థులకు చేయూత అందించడంలో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సంస్థ ముందు ఉంటుందని గ్రామీణ



ప్రాంతాల్లోని విద్యార్థులు సరైన వనరులు స్టడీ మెటీరియల్ లేకపోవడం వల్ల విద్యలో వెనుకబడుతున్నారని,పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి మండలానికి,మీ పాఠశాలకు మంచి పేరు తేవాలని తెలపడం జరిగింది.రక్ష ఏఎస్ఓ చరణ్ కుమార్ మాట్లాడుతూ... పదవ తరగతి అనేది విద్యార్థుల జీవితంలో కీలకమైన మలుపు అని,ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రమశిక్షణ కూడా అవసరమని తెలపడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసినందుకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చా నాయక్,జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్,రక్ష ఏఎస్ఓ చరణ్ కుమార్,వాలంటీర్ పోచాలు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కనుల పండుగ ముగిసిన చేన్నాపూర్ మల్లన్న జాతర మహోత్సవం...



**శివంపేట,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని చేన్నాపూర్ గ్రామంలో మల్లన్న జాతర మహోత్సవాలు కనులు పండగలు నిర్వహించారు.గత మూడు రోజులుగా జాతర ఉత్సవాలలో భాగంగా బోనాలు పోతురాజుల విన్యాసాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీతరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తో పాటు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజారమణ గౌడ్,శివంపేట సర్పంచ్ రాజిపేట వెంకటేష్, లతోపాటు చేన్నపూర్ గ్రామ సర్పంచ్ ఆకుల కొమరయ్య,ఉపసర్పంచ్ గుమ్ముల శ్రీలత- శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బొల్ల భారతి బిక్షపతి, పాలకవర్గ సభ్యులు,చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి..

**జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి,ఫిబ్రవరి 10(సూర్యరేఖ)** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం (11 వ తేదీ)జరగనున్న పోలింగ్ రోజున అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలు దుకాణాలు కర్మాగారాలలో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే,అన్ని ప్రభుత్వ కార్యాలయాలు స్థానిక సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములుగా ప్రతి ఓటరు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## చేన్నాపూర్ గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్,లకు ఘన సన్మానం..




**శివంపేట,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆకుల కొమరయ్య,ఉప సర్పంచ్ గుమ్ముల శ్రీలత-శ్రీనివాసును షాపూర్ వాస్తవ్యులు మామిడిల ప్రవీణ్ చారి ముట్రాజ్ ప్రవీణ్ కుమార్ ముదిరాజ్,లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారీ మెజారిటీతో విజయం సాధించి నందుకు గ్రామీణ అభివృద్ధి చేసే అవకాశం దక్కినందుకు వారిని ఈ సందర్భంగా వారిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గుమ్మల శ్రీనివాస్, గుమ్ముల రవి తదితరులు పాల్గొన్నారు..

## జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఇంట్లో మద్యం నిల్వలు..

**పట్టించుకోని జగిత్యాల పోలీసులు**



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓ కాంగ్రెస్ అభ్యర్థి ఇంట్లో మద్యం బాటిళ్లు డంప్ చేస్తుండగా స్థానికులు అడ్డుకున్నారు. అయితే స్థానికులు సమాచారం అందించగా అక్కడికి వెళ్లిన పోలీసులు కేవలం పరిశీలించి వెళ్లిపోయారు.కనీసం అభ్యర్థి ఇంట్లోకి పోలీసులు వెళ్లకపోవడం తో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీకి చెందిన వ్యక్తి కావడంతోనే పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించారన్న విమర్శలు వస్తున్నాయి.

# అక్రిడిటేషన్ కార్డులు తగ్గిస్తే ఊరుకునేది లేదు..కేబుల్ చానళ్ళకు పాత పద్ధతిలోనే ఇవ్వాలి

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్**





**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో కేబుల్ చానళ్ళపై జరుగుతున్న ప్రభుత్వ కక్షపూరిత,వివక్ష చర్యలకు నిరసనగా అనేక మంది కేబుల్ చానల్ జర్నలిస్టులు మంగళవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాలశాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్)ను ముట్టడి కార్యక్రమం చేపట్టారు.మీడియా అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించి కేబుల్ చానల్ జర్నలిస్టులకు పాత పద్దతిలో అక్రెడిటేషన్ కార్డులివ్వాలని డిమాండ్ చేస్తూ ర్యాలీగా బయలుదేరి కమీషనర్ కార్యాలయంలోకి దూసుకెళుతున్న జర్నలిస్టులను పోలీసులు అడ్డుకున్నారు.దీంతో జర్నలిస్టులు కమీషనర్ కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించారు.దాదాపు రెండు గంటల పాటు నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు.రాష్ట్ర కేబుల్ చానళ్ళ ఆపరేటర్స్,జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ చానల్ వ్యవస్థ గ్రామీణ,పట్టణ ప్రాంతాలకు విస్తరించి, ప్రభుత్వ కార్యక్రమాలు,సంక్షేమాభివృద్ది పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో తమ వంతు కృషి చేస్తున్నాయని, అన్ని జిల్లాల్లో కేబుల్ ఛానల్ జర్నలిస్టులు నిరంతరంగా పనిచేస్తున్నారని అన్నారు.దాదాపు మూడు దశాబ్దాలుగా విసిపి,వీసిఆర్ ఉన్న కాలం నుండి నేటిదాకా గ్రామీణ ప్రాంతాల నుండి,పట్టణాల దాకా కేబుల్ ద్వారా వార్తా ప్రసారాలను అందిస్తూ ముందుకు సాగుతున్నారని శాటిలైట్ చానల్స్ లేనప్పుడే స్థానిక వార్తల సమాహారాన్ని ప్రజలకు సిటీ కేబుల్ రూపంలో అందించారని,గ్రామీణ ప్రాంత వార్తలను ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేసే విషయంలో ఇప్పటికీ కేబుల్ చానళ్ళ పాత్ర అగ్రభాగమే అని అన్నారు.అలాంటి కేబుల్ చానళ్ళకు నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నుండి తెలంగాణ వచ్చిన తర్వాత జీవో 239లో కొంత న్యాయం జరిగిందని రాష్ట్రస్థాయిలో ఐఅండ్ పిఆర్ ద్వారా ప్రతి కేబుల్ ఛానల్ కు12 అక్రెడిటేషన్ కార్డులు,జిల్లా స్థాయిలో ఆచానల్ ప్రసారాలు ఉన్నట్లయితే నాలుగు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చారని,ప్రస్తుత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 252లో రాష్ట్ర స్థాయిలో కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.252 జీవో ద్వారా అన్యాయం జరిగుతుందన్న విషయాన్ని తాము ఇప్పటికే పలు మార్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సమాచార పౌరసంబధాలశాఖ స్పెషల్ కమీషనర్ ల దృష్టికి తీసుకువెళ్ళామని ఇటీవల సచివాలయంలో జరిగిన సమావేశంలో కూడా జీవో 252లో కేబుల్ చానళ్ళ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతున్న విషయాన్ని తాము ప్రస్తావించి జీవోను సవరించాలని కోరామని అయన తెలిపారు.జీవోను నామమాత్రంగా సవరించి అందులో కొన్నింటికి సవరణలు చేస్తూ జీవో 103లో చేర్చారని,కానీ కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు మాత్రం ఈ సవరణ జీవోలో కూడా అన్యాయమే జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కేబుల్ చానళ్ళకు విధించిన కొత్త నిబంధనలు సడలించి గతంలో మాదిరిగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేబుల్ చానెల్స్ కు హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్ లో ఐఅండ్ పీఆర్ ద్వారా12రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కార్డులు,కేబుల్ ఛానల్ ప్రసారాలు జరిగే ప్రతి జిల్లా కేంద్రంలో 4అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ప్రతి జిల్లా కేంద్రంలో కేబుల్ చానళ్ళకు ఆఫీస్,స్టూడియో ఉండాలన్న నిబంధనను తొలగించాలని,సవరణ జీవోలో రాష్ట్ర, జిల్లా స్థాయి మీడియా అక్రిడిటెషన్ కమిటీలలో కేబుల్ చానల్స్ జర్నలిస్టుల నుంచి ఒక ప్రతినిధికి అవకాశం కల్పించాలని అయన డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీసాగర్ రమణ,తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్(టీఎస్ యూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్,సంజీవ కుమార్,హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్,కో కన్వీనర్లు బ్రహ్మం సంతోష్,తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆనంచిన్ని వెంకటేశ్వర రావు,కేబుల్ చానల్ జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వీ3 చానల్ సీఈవో డాక్టర్ కాచం సత్యనారాయణ వీ5 చానల్ సీఈవో వెంకటేష్, ఎస్9 చానల్ సీఈవో రవికుమార్ తదితరులు పాల్గొని కేబుల్ చానల్ జర్నలిస్టుల పోరాటానికి మద్దతు తెలిపారు.అనంతరం జాయింట్ యాక్షన్ కమిటీ,టీడబ్ల్యూజేఎఫ్ తరపున వేర్వేరుగా సమాచార పౌరసంబధాల శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్ కు వినతి పత్రాలు అందజేశారు.

# కమ్యూనిటీ సెంటర్లకు మహార్దశ.!





ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఫిబ్రవరి10 (సూర్యరేఖ)** గతంలో ఎన్నడూ లేని విధంగా కమ్యూనిటీ సెంటర్లను అద్భుతంగా తీర్చిదిద్దామని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.దీంతో డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో ఉన్న కమ్యూనిటీ సెంటర్లకు మహార్దశ వచ్చిందన్నారు.

**-కమ్యూనిటీ సెంటర్లకు శంకుస్థాపనలు**

ఉప్పల్ డివిజన్ లోని పలు కాలనీలలో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి తో కలిసి పలు కమ్యూనిటీ సెంటర్లకు శంకుస్థాపన చేశారు.సౌత్ స్వరూప్ నగర్ లోని కమ్యూనిటీ హాల్ ను రూ.20 లక్షలతో అదనపు అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన హనుమసాయినగర్ లో రూ.15 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన సాయిబాబాకాలనీలో రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్ అదనపు భవనం నిర్మాణానికి శంకుస్థాపనలను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి చేశారు.కార్యక్రమంలో సౌత్ స్వరూప్ నగర్ గజ్జల వెంకటరెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,గిండీ ప్రతాప్ రెడ్డి రామ్ రెడ్డి,బసిరెడ్డి,మాధవ్,బర్ల కృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి,మంద మురళికృష్ణారెడ్డి అంజయ్య భాష జగన్నాథ్ పాటిల్ యాదగిరి కృష్ణయ్య వినోద్ నారాయణరావు,కుంద్ర శీను రామునరేష్ రాజేశ్వరి రజిత హనుమసాయినగర్ కాలనీ పెద్దలు దుబ్బాలక్ష్మా రెడ్డి,కట్టా కృష్ణరెడ్డి షామీర్‌పేట హనుమంత్ రెడ్డి,పొన్నం సీను అనంతుల నరసింహ,అన్వర్ పాషా,కట్ట జంగారెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి,మంద మురళికృష్ణారెడ్డి బెల్లంకొండ రమేష్,మందు సుమన్ కృష్ణారెడ్డి బోడిగ మల్లేష్,శాగ శేఖర్,శాగ రాములు,బుడిద జాంగీర్ గౌడ్,పాశం వెంకట్ రెడ్డి, గణేష్,పిల్లి రాములు జొన్నల శేఖర్ ఇప్పలపల్లి శంకర్ గౌడ్ దాడి నరసింహరెడ్డి బాబు రాంబాబు రాజు మోహన్,కమ్మ లక్ష్మణ్ శివ రెడ్డి, చెనగోని శివ జంగారెడ్డి,పొన్నం లక్ష్మణ్,సాయి బాబా కాలనీ



అధ్యక్షులు లెక్కల అంజిరెడ్డి సురేష్, తుమ్మల దేవిరెడ్డి చంద్రారెడ్డి,బొమ్మల శేఖర్, రమణారెడ్డి సత్తిరెడ్డి నరసింహారెడ్డి జంగారెడ్డి, బిక్షపతి సుబ్బారెడ్డి బొమ్మోజి రత్నం బన్నీ భీమా సేమ్ సురేష్ యాదవ్ గణేష్ ఉపేందర్ యాదవ్ రామచందర్ మోహన్ నాయక్ సునీత సువర్ణ బాలమణి దీప రమ్య మమత స్వప్న మంజుల యశోద లలిత రంగమ్మ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

## శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని పాదయాత్రతో చేరుకున్న శివ స్వాములు..

**శివంపేట,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంకి చెందిన కొడకంచి గణేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించిన పాదయాత్ర మంగళవారానికి శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని చేరుకున్నారు.శివంపేట నుండి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పాదయాత్ర కొనసాగించి నేటితో శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని చేరుకున్నారు.ఈ సందర్భంగా గురుస్వామి గణేష్ స్వామి మాట్లాడుతూ...గత సంవత్సరం లాగే పాదయాత్ర ద్వారా శ్రీశైలం దర్శనాన్ని ఈ సంవత్సరం కూడా సందర్శించుకున్నామని,పాదయాత్ర ప్రారంభించి నేటితో శ్రీశైలం చేరుకున్నామని ఈ సందర్భంగా మీడియాతో తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామానికి చెందిన శివస్వాములు ఉన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి..

**కారముంగి సర్పంచ్ రవిపటేల్**



**నాగుల్ గిద్ద,ఫిబ్రవరి10(సూర్యరేఖ)**గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని కారమంగి సర్పంచ్ రవిపటేల్ అన్నారు.మంగళవారం గ్రామంలో సుమారు రూ.15 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విశ్వనాథ్,నర్సింగ్ పటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు భారీ ఏర్పాట్లు..

**624 మంది సిబ్బంది,300 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు..**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపాలిటీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి తెలిపారు. బుధవారం జరగనున్న పోలింగ్‌కు సంబంధించి అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డులకు మొత్తం 68పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఐదుగురు సిబ్బంది చొప్పున మొత్తం 624మంది ఎన్నికల సిబ్బందిని విధుల్లో నియమించా మని వెల్లడించారు.ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా 300మంది పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు.

## మహాత్మాగాంధీ నేషనల్ అవార్డు-2026 అందుకున్న రేగళ్ల సతీష్ రెడ్డి



**ఉప్పల్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆయాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి హైదరాబాద్ లో నిర్వహించిన మహాత్మాగాంధీ నేషనల్ అవార్డ్స్- 2026 సంవత్సరంలో సామాజికవేత్త,సంఘ సేవకులుగా కాప్రాకు చెందిన రేగళ్ల సతీష్ రెడ్డికి అవార్డు పొందారు.అవార్డును ప్రముఖగాయకుడు నల్గొండ గద్దర్ నరసన్న సీనియర్ సినిమా నటులు హసనూరి శ్రీనివాస్ చేతుల మీదుగా తీసుకోవడం ఆనందంగా ఉందని రేగళ్ల సతీష్ రెడ్డి పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.మున్నా,రాష్ట్ర అధ్యక్షులు నయీమ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గప్రసాద్,లు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరబోయిన రజిత,జవహర్ నగర్ కార్పొరేటర్ నిహారిక గౌడ్,బాజిరెడ్డి సినిమా నటులు, సంఘ సేవకులు,మన స్నేహం కావేరి,సుజతగౌడ్, వివిధ జిల్లాల నుండి 400మంది వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన సైబరాబాద్ సీపీ రమేష్



**మేడ్చల్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎల్లంపేట మున్సిపాలిటీలో ఏర్పాట్లను మంగళవారం సైబరాబాద్ సీపీ రమేష్ పరిశీలించారు. డబిల్‌పూర్‌లోని పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన సీపీ, బ్యాలెట్ బాక్స్‌లు,ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను సమీక్షించారు.అలాగే కౌంటింగ్ సెంటర్‌లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భద్రతా పరంగా ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం డబిల్‌పూర్‌లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ స్వామి నాయక్,ఏసీపీ శంకర్ రెడ్డి,సీఐ సత్యనారాయణ,పోలీస్ సిబ్బంది,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ బంగ్లాదేశీ,రోహింగ్యా వలసదారుల అంశంపై మూడు వారాల లోపు నివేదికను అందచేయాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన తెలంగాణ హైకోర్టు**

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న అక్రమ బంగ్లాదేశీ, రోహింగ్యా వలసదారుల అంశంపై మూడు వారాల లోపు సమగ్ర స్థితి నివేదికను దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు అడ్వకెట్ కాశీంశెట్టి కరుణాసాగర్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ నెం.4024 బై 2026 విచారణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు మంగళవారం ఆదేశించింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు అడ్వకెట్ కాశీంశెట్టి కరుణాసాగర్ తన ప్రతినిధానంపై చర్యలు తీసుకోడంలో తెలంగాణ ప్రభుత్వంతో పాటు హైదరాబాద్,సైబరాబాద్ మరియు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్లు విఫలమయ్యారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా అడ్వకెట్ కాశీంశెట్టి కరుణాసాగర్ విడుదల ప్రెస్ నోట్ లో కేసు పూర్వాపరాలు వివరిస్తూ...పిటిషన్‌లో పునః,పునః ఫిర్యాదులు చేసినప్పటికీ,అక్రమంగా రాష్ట్రంలో నివసిస్తున్న



బంగ్లాదేశీ మరియు రోహింగ్యా వలసదారులను గుర్తించడం,ధృవీకరించడం లేదా అదుపులోకి తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.బంగ్లాదేశీ మరియు రోహింగ్యాల ఉనికి జాతీయ భద్రత ప్రజాశాంతి మరియు జనాభా సమతుల్యతకు తీవ్రమైన ముప్పుగా మారిందని పిటిషనర్ అడ్వకెట్ కాశీంశెట్టి కరుణాసాగర్ వాదించారు. అక్రమ వలసదారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ 04జనవరి 2026న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారిక ప్రతినిధానం సమర్పించిన ప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని,




అందువల్లే హైకోర్టు అసాధారణ న్యాయ అధికారాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని అడ్వకెట్ కాశీంశెట్టి కరుణాసాగర్ తెలిపారు.ఈ అంశం యొక్క తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు,ప్రస్తుత పరిస్థితి మరియు ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై మూడు వారాలలోపు నివేదికను దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందని తెలంగాణ హైకోర్టు అడ్వకెట్ కాశీంశెట్టి కరుణాసాగర్ తెలిపారు.

# మున్సిపల్ పోలింగ్ కు పటిష్ట ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి...ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి..
సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్,సీసీ కెమెరాలతో పర్యవేక్షణ..
అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు..
సత్తుపల్లి,కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్,స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి,ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** జిల్లాలో ఐదు మున్సిపాలిటీలలో పోలింగ్ సజావుగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాటు చేశామని ప్రజలు ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఫిబ్రవరి11 బుధవారం నిర్వహించే మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీకి జ్యోతి నిలయం నందు, కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రాలతో పాటు రిసెప్షన్ స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు,పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు.ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం,పివో డైరీ నింపడం,అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి,ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్,స్ట్రాంగ్ రూంకు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని,ఎన్నికల విధులు నిర్వహించే వారికి ఏర్పాటు చేసిన చోటనే బసచేయాలని అధికారుల ను కలెక్టర్ ఆదేశిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ ఎన్నికలను విజవంతంగా పూర్తి చేసిన స్ఫూర్తితో జిల్లాలో పురపాలక ఎన్నికలను పకడ్బందీ చర్యలతో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఫిబ్రవరి11బుధవారం జిల్లా



పరిధిలో ఏదులాపురం వైరా,మధిర,కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీలలో వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఫిబ్రవరి13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తామన్నారు.

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి...**

ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని,సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని,సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఎటువంటి ఒత్తిడులు,భయాందోళనలు లేకుండా తమ ప్రజాస్వామ్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు.ఓటు హక్కు అందరి భాధ్యత అని,ప్రతి ఓటు విలువైనదని,ఓటర్లు అందరూ నిర్ణిత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి,ఎవరి ప్రభావానికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు.జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 117



వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు.ఎన్నికల సజావు నిర్వహణకు పూర్తిస్థాయిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేసి,మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు వివరించారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు,తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు సరిపడా బస్సులను సిద్ధం చేసినట్లు,పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు.

**-ఎన్నికలు ప్రశాంతంగా,స్వేచ్ఛ,న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలి..**
**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

పోలింగ్ సిబ్బంది,అన్ని శాఖల అధికారులు పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు తాగునీరు కూర్చునే ఏర్పాట్లు ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహసీల్దారు లక్ష్మి,ఎంపీడీవో చంద్రశేఖర్ మున్సిపల్ కమీషనర్లు నరసింహ రామదుర్గారెడ్డి సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ లో కూల్చివేసిన చర్చి పునర్నిర్మాణం కొరకు కృషి చేస్తా

## ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ బస్తీలో నిర్మాణంలో ఉన్న చర్చిని కూల్చివేశారని,తమకు న్యాయం చేయాలని కోరుతూ చర్చి సభ్యులు,క్రైస్తవ పెద్దలు మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రెవెన్యూ అధికారులు కూల్చివేసిన చర్చిని పునర్నిర్మాణం కోసం కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు.ఈ



కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల ప్రతినిదులు సాయిలు,రెవరెండ్ డాక్టర్ జిఎస్.విజయ భూషణ మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్,పలుగుచెరువు మహేష్,రగడంపల్లి శ్రావణ్,అనుముల జాన్ పాల్



రెవరెండ్ పి.స్వర్ణ కుమార్,రెవరెండ్ కె.సుందర్ పాల్,రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్,రెవరెండ్ గిడ్యోన్ రెవరెండ్ కుమార్ నాయక్,గుంటి సురేష్ తదితరులు ఉన్నారు


## శివరాంపల్లి పిల్లర్ నెంబర్ 274 వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కరించండి..




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** శివరాంపల్లి పీవీఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 274వద్ద నిత్యం ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మంగళవారం రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులకు ఫర్యాదు చేశారు.ఇక్కడ బస్టాప్ ఉండటంతో పాటు యూటర్న్ కూడా ఉండటం నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని,దీని వల్ల తరచూ ప్రమాదాలు కూడ జరుగుతున్నాయని ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజు,కు వివరించారు.అదే విధంగా పిల్లర్ నెంబర్ 271నుంచి 277వరకు సర్వీస్ రోడ్డులో వ్యాపార సముదాయాలకు వచ్చే వాహనదారులు రోడ్ల పైనే అక్రమంగా వాహనాలను పార్కింగ్ చేస్తుండటం ట్రాఫిక్ సమస్యతో కాలనీ వాసులకు,ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారికి ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు.పుట్ పాత్ వ్యాపారుల వల్ల చాలా సమస్య ఉత్పన్నమవుతుందని అసోసియేషన్ అధ్యక్షులు పి. వెంకటేష్,ఉపాధ్యక్షులు డి.ఆంజనేయులు,కార్యదర్శి ఎస్.శ్రీనివాస్,గణేష్,లు ఇన్స్పెక్టర్ కు వివరించారు. పలుమార్లు ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా వ్యాపారస్తులకు చెప్పిన పట్టించుకోవడంలేదని తెలిపారు.సమస్యను విన్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మాట్లాడుతూ...ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్న ప్రాంతాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు.

## రాయికల్ మున్సిపల్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థికి ఓటు వేయాలి

**- రాయికల్ మాజీ సర్పంచ్ చైర్మన్ అభ్యర్థిగా మచ్చ నారాయణ పిలుపు**



**జగిత్యాల,ఫిబ్రవరి 10 (సూర్యరేఖ):** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీని రాష్ట్రంలోని అభివృద్ధి చేసి మొదటి స్థానాన్ని ఏర్పాటు చేస్తానని రాయికల్ మున్సిపల్ బిజెపి చైర్మన్ అభ్యర్థి మచ్చ నారాయణ తెలిపారు.గతంలో నా అభివృద్ధిని చూసి మా బిజెపి పార్టీకి ఓటు వేయాలని ఆయన కోరారు.గతంలో కేశవనత ఆలయాన్ని అభివృద్ధి చేశాను.దాని ప్రహరీ గోడ నిర్మించి గార్డెన్ ఏర్పాటు చేసి ముఖ్యంగా దేవాలయానికి ఎదురుగా గణపతి ఆలయం నిర్మించి ఆలయాన్ని పునా ప్రతిష్ట చేయించాను.అది హయాంలోనే జరిగింది.అది కాక నేను సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామంకు స్మశానవాటిక లేకుంటే ఒక ఎకరం భూమి కొని అందులో స్మశాన వాటిక ఏర్పాటు చేశానన్నారు.అదికాక గ్రామంలో నీటి కొరత ఉండడంతో ఫిల్టర్ బెల్టుకు ఒక ఎకరం భూమి కొని మాజీ ఎమ్మెల్యే రత్నాకర్ రావు ఆధ్వర్యంలో నీటి కొరత తీర్చడానికి ఏర్పాటు చేశానన్నారు.అదికాక గ్రామం నడివీధిలో నుండి 40 ఫీట్ల రోడ్డు కోసం దుకాణదారులు మెప్పించి,ఒప్పించి రోడ్ సౌకర్యం ఏర్పాటు చేశానని,అవినీతి లేని రాయికల్ గ్రామపంచాయతీ అని అందరు మెచ్చుకునే విధంగా చేశానని,ఇప్పుడు అంగడీ బజార్ బస్సు షెల్టర్ అలాగే గాంధీ విగ్రహం వద్ద బస్సు సెల్టర్ గతంలో నిర్మించిన బస్టాండును పునరుద్ధరిస్తానని రాయికల్ కు బస్సు లేదనే విధంగా బస్సులు ఏర్పాటు చేస్తానని అన్నారు.గత ఐదు సంవత్సరాలు మున్సిపాలిటీ భ్రష్టు పట్టించారని బిజెపి చైర్మన్ అభ్యర్థిగా మచ్చ నారాయణ ఎన్నుకోవాలని అలాగే 12 వార్డులలో మా అభ్యర్థులు ఓట్లు వేయాలని అభివృద్ధి విషయానికొస్తే గ్రామంలో పట్టణంలో 100పిట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తానని గతంలో బై పాస్ రోడ్ 100 ఫీట్ల రోడ్డు నిర్మించింది నేనేనని మాదిగ కుంటను సుందరీకరణ చేసి మురికి నీరు కలవకుండా నేరుగా మురికి కాలువ నిర్మిస్తానని అన్నారు.అలాగే కట్ట నుండి నేరుగా ఫారెస్ట్ ఆఫీసు వరకు రోడ్డు నిర్మిస్తానని ఐదు సంవత్సరాల మునిసిపాలిటీ అవినీతి రహితంగా మారిందని ఎలాంటి అభివృద్ధి లేదని,మునిసిపాలిటీ అంటే పట్టణవాసులు భయపడుతున్నారని మునిసిపాలిటీలో అవినీతి రహితంగా అభివృద్ధి చేస్తానని రాష్ట్రంలో కాక దేశంలో కూడా రాయికల్ మున్సిపాలిటీ ఏర్పడే విధంగా చేస్తానని రాయికల్ గ్రామస్తులు పట్టణవాసులు పార్టీకి వారి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.పట్టణవాసుల తోడ్పాటుతో స్మశాన వాటిక ఫిల్టర్ బెడ్ కేశవనాత ఆలయం ముందు వినాయకుని గుడికి, అలాగే వెంకటేశ్వర్లు గుడికి చందాలు ఇచ్చి గుళ్లను నిర్మింపజేశారన్నారు. అలాగే నేను సర్పంచ్ గా మొదలు కాగా 150 మందికి పింఛన్లు ఉండే వాటిని 2000 మందికి పింఛన్లు ఇప్పించానని రాష్ట్రంలోనే అభివృద్ధి పరచాలని దేశంలో మోడీ దూసుకెళ్తున్నట్టు రాయికల్ లో కూడా అలా చేయాలంటే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి ఆశీర్వదిస్తారని కోరుతున్నానన్నారు.ఏ సమస్యనైనా పట్టణవాసులతో చర్చించి వారి సలహాలతోనే ముందుకు వెళ్తానని తనను చైర్మన్గా,12 మంది బిజెపి అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.

# జగిత్యాల జిల్లా లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల,ఫిబ్రవరి10(సూర్యరేఖ)**మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా తప్పనిసరిగా ఉండాలి అని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు జగిత్యాల జిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల11తేదీన ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు18రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు

**-అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు..**

ఓటర్ గుర్తింపు కార్డు,ఆధార్ కార్డు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు,ఫోటోతో కూడిన పోస్టాఫీస్ /బ్యాంక్ పాస్‌బుక్,కార్మిక మంత్రిత్వశాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్,పాన్ కార్డు ఫోటోతో కూడిన ఎస్సీ ఎస్టీ బీసీ కుల ధృవీకరణ పత్రాలు భారతీయ పాస్‌పోర్టు ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు ఎంపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డు దివ్యాంగుల గుర్తింపు కార్డు పట్టాదార్ పాస్ పుస్తకం,రేషన్ కార్డు ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ స్వాతంత్ర్య సమరయోధుల ఐడీ కార్డ, ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డుపై గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగిశీచుకోవాలని బి.సత్యప్రసాద్ కోరారు.

# విద్యార్థుల ప్రతిభకు వేదికగా స్వయం పరిపాలన దినోత్సవం

## నాయకత్వానికి తొలి అడుగుస్వయం పరిపాలన..

## ఎలకుర్తి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన వేడుకలు..





**మెదక్ జిల్లా/టేక్మాల్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎలకుర్తిలో మంగళవారం నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం ఉత్సాహభరితంగా,శ్రద్ధగా సాగింది. విద్యార్థులే అధికారులుగా,ఉపాధ్యాయులుగా మారి పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వీకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 10వ తరగతి విద్యార్థులు తరగతులు నిర్వహిస్తూ పాఠశాలలో క్రమశిక్షణ,బాధ్యతాయుతమైన వ్యవ హారంతో అందరినీ ఆకట్టుకున్నారు. కలెక్టర్‌గా కళ్యాణ్, డిప్యూటీ కలెక్టర్‌గా అశ్వంత్ జిల్లా విద్యాధికారిగా కె. అర్చన,డిప్యూటీ విద్యాధికారిగా శివచరణ్ గౌడ్, మండల విద్యాధికారిగా ప్రసన్న బాధ్యతలు చేపట్టారు. ఎలకుర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా గౌండ్ల లిఖిత వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా సాయినిహాల్ రాధిక రసజ్ఞ ప్రవళిక హరికృష్ణ నాగరాజు ఆంజనేయులు శ్రీహరి సతీష్ బీరప్ప సుప్రజ సుప్రియ అమ్రా ఆసియా సంకీర్తన అలంక్రిత సాత్విక శివానీ శ్రీజ శ్రావణి సంతోష్ శ్రీకాంత్ పృథ్విరాజ్ నరేందర్ శ్రావ్య మానస నిహారిక అర్చన, సావిత్రి వినోద దిలీప్ మనోజ్ అబేద్ వేణు వెంకటేష్ తదితరులు సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రమేష్,శాంసన్ రెడ్డి గోపాల్ రెడ్డి సిద్దార్థ్ శంకర్ రావు, శ్రీవిద్య సమీర్ అలీ అరుణ శేఖర్ నరేష్ సమక్షంలో విజయవంతంగా జరిగింది. విద్యార్థుల్లో నాయ కత్వ లక్షణాలు బాధ్యతాభావం పెంపొందించ డంలో ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది.

# అత్తాపూర్ డివిజన్ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పని చేశా

**ఐదేళ్ల పాటు ప్రజల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు..**

**రూ.70 కోట్లతో అభివృద్ధికి చొరవ..**

**అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీత గౌరీశంకర్ వెల్లడి**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** అత్తాపూర్ డివిజన్ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా పని చేశానని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీత గౌరీశంకర్ వెల్లడించారు.అత్తాపూర్ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఐదేళ్ల పాటు ఎంతగానో శ్రమించానని గుర్తుచేశారు.సుమారు రూ. 70 కోట్లతో అభివృద్ధికి చర్యలు తీసుకున్నానని వెల్లడించారు.రికార్డు స్థాయిలో రోడ్ల నిర్మాణం చేపట్టానని వివరించారు.అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్ ఐదేళ్లపాటు పదవి కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకోవడంతో సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...తాను కార్పొ రేటర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి గడిచిన 5 సంవత్సరాలలో అత్తాపూర్ ప్రజలు తనపై నమ్మకంతో అప్పగించిన ప్రతి పనిని పూర్తి చేశానన్నారు.డివిజన్ కు చేసిన అభివృద్ధి పనులను బాధ్యతాయుతంగా పని చేసినట్లు వివరించారు.డివిజన్లోని ప్రతి ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అవిశ్రాంతంగా కృషి చేశానని వెల్లడించారు. దాదాపు రూ. 70 కోట్ల రూపాయల విలువ చేసే రోడ్లు ఇతర అభివృద్ధి పనులను చేపట్టామని రికార్డు స్థాయిలో ప్రతి బస్తీ కాలనీతో పాటు అన్ని ప్రాంతాలలో రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని స్పష్టం చేశారు. ఇంకా నిర్మాణ దశలో ఉన్నాయని అవి మరి కొన్ని రోజుల్లో పూర్తి అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా మురుగునీటి వ్యవస్థను పటిష్టం చేయడంలో అధికార యంత్రాంగం తనకు పూర్తిగా సహకరించిందన్నారు. అభివృద్ధి పనులు చేపట్టే సమ యంలో ఆయా బస్తీలు కాలనీల ప్రజలు తమ సహకారం అందించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. నిధుల మంజూరులో అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,లు,అన్ని డిపార్ట్మెంట్ ల అధికారులకు బీజేపీ రాష్ట్ర,జిల్లా నియోజకవర్గం డివిజన్ శక్తికేంద్రం బూత్ లవరకు పెద్దలకు నాయకులకు కార్యకర్తలకు ముఖ్యంగా అత్తాపూర్ డివిజన్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.



**మెదక్ జిల్లా/టేక్మాల్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** ఎలకుర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సెల్ఫ్ గవర్నమెంట్ డే కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి విద్యార్థిని గౌండ్ల లిఖిత ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యత లు స్వీకరించి పాఠశాల పరిపాలన కార్యక్రమాలను నిర్వహిస్తున్న దృశ్యం

## ఇసుక కోసం హస్తాల్పూర్ గ్రామస్తుల ధర్నా..

**తహసిల్దార్ జోక్యంతో ధర్నా విరమణ..**



**వెల్దుర్తి,ఫిబ్రవరి10(సూర్యరేఖ)**ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఇసుకను తరలించకుండా అధికారులు అడ్డుపడుతున్నారని వెల్దుర్తి మండలంలోని హస్తాల్పూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు మంగళవారం ఉదయం వెల్దుర్తి నుండి తూప్రాన్ వెళ్లే ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు.హస్తాల్పూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అనుమతులను అధికారులు ఇవ్వడం లేదని మండిపడుతూ లబ్ధిదారులు రోడ్డుపై బైఠాయించడంతో వెల్దుర్తి నుండి తూప్రాన్ వైపు నుండి వచ్చే వాహనాలు నిలిచిపోవడంతో రెండు గంటల పాటు వాహనదారులు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న వెల్దుర్తి తహసిల్దార్ శ్రీనివాస్ గ్రామానికి చేరుకొని లబ్ధి లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామం నుండే ఇందిరమ్మ ఇండ్ల పేరాఇసుకను ఇతర గ్రామాలకు తరలిస్తున్నారని ఫిర్యాదు రావడంతో అనుమతులతో కూడిన ఇసుక ట్రాక్టర్లనుతమ సిబ్బందిచే లబ్ధిదారుల ఇండ్లకు తరలిస్తున్నామన్నారు.గ్రామం పక్కనే ఉన్న ఇసుకను ఇతర మండలాల వారికి అనుమతులతో ఇస్తే తమగ్రామస్తులకు ఇసుక ఇవ్వడంలో ఆంక్షలు ఎందుకని సర్పంచ్ నరసింహారెడ్డి తాహసిల్దార్ దృష్టికి తెచ్చారు.తమకు ఇసుకను ఇచ్చేవరకు రోడ్డుపైన నుండి లేచేది లేదని లబ్ధిదారులు భీష్మించుకొని కూర్చోవడంతో తాహసిల్దార్ మాట్లాడి రోజువారీగా లబ్ధిదారులకు ఇసుక అనుమతిని ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరిపించారు.ఈకార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్,మాజీ సర్పంచ్ పాండు రంగా చారి,గ్రామస్తులు విష్ణు లక్ష్మీనారాయణ సాయిరాం నర్సింలు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లతో కార్మికులకు తీవ్ర అన్యాయం..

**భవన నిర్మాణ గ్రేటర్ లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ కే.చెన్నయ్య**





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి10 (సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు తీవ్ర అన్యాయం చేయడం జరిగిందని భవన నిర్మాణ గ్రేటర్ లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ కే.చెన్నయ్య అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలో 4 లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12 దేశ వ్యాప్త సమను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నశించాలని అన్నారు.కార్మికులకు శాపంగా మారిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని,అలాగే 2025 విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలన్నారు.వీబీ రాంజీ చట్టాన్ని కూడా రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయరాదన్నారు.ఈ కార్మిక హక్కులను కాపాడుకోవాలంటే అన్ని కార్మిక సంఘాలు కలిసి ఐక్య పోరాటాలు చేయాలన్నారు.పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప కార్మికుల పొట్టలు కొడుతూ పెట్టుబడిదారులకు అనుకూలంగా తీసుకువచ్చిన ఈ నాలుగు లేబర్ కోడ్ లను నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని,ఈ చట్టాలను రద్దు చేసే వరకు కార్మిక పోరాటాలు చేస్తూ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపే సత్తా కూడా కార్మిక వర్గానికి ఉందని పిలుపునిచ్చారు.

# బీజేపీ నాయకులపై అధికార పార్టీ బెదిరింపులు మానుకోవాలి





రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులను బెదిరింపులకు గురి చేయాలనుకోవడం సిగ్గు చేటని రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ అన్నారు.అధికార పార్టీ మదంతో భారతీయ జనతా పార్టీ నాయకులను బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లామక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వార్డు బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ అధికార పార్టీ బెదిరింపులకి మృతి చెందడంతో డీజీపీ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు.రాజేంద్రనగర్ డివిజన్ నాయకులను అరెస్టు చేసి సైబరాబాద్ పోలీసు స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా సందీప్ ముదిరాజ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పాలకులు బీజేపీ పార్టీ నాయకులను బెదిరింపుల కు గురి చేస్తూ ప్రాణాల మీదకు తీసుకువస్తు న్నారన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతాయని ఎద్దేవా చేశారు.డీజీపీ కార్యాలయాన్ని ముట్టడి చేసేందుకువెళ్తున్న తమను అడ్డుకొని అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో హరికిషన్ జి,సోల్కర్ రెడ్డి,బందారు బాలకృష్ణ,జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి,విజయ్ యాదవ్,అల్లి శివ నాయకులు పాల్గొన్నారు.

# శేరిపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన వేడుక

**స్వయం పరిపాలనతో విద్యార్థుల నూతనోత్సాహం..**






**మెదక్ జిల్లా/టేక్మాల్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)**మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధి ఎలకుర్తి గ్రామపంచాయతీ శేరిపల్లి స్థానిక ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్స వం ఘనంగా ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థులే అధికారులు ఉపాధ్యాయులుగా బాధ్య తలు చేపట్టి పాఠశాల నిర్వహణలో పాల్గొనడం విశేషంగా నిలిచింది.ఈ వినూత్న కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో నాయకత్వ లక్షణాలు బాధ్యతా భావం పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. బాల్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యక్ష అనుభవంతో బాధ్యతలు నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించే ధైర్యం, సామర్థ్యం పెరుగు తుందని పేర్కొన్నారు.విద్యార్థుల ప్రతిభ చొరవ కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చింది. కార్యక్రమంలో 5వ తరగతి విద్యార్థులు కీలక పాత్రలు పోషించారు. కలెక్టర్‌గా ధరణి, డీఈవోగా శ్రీనాథ్ ఎంఈఓగా మధు,కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ గా దీక్షిత,పాఠశాల హెడ్‌మాస్టర్‌గా భాస్కర్ బాధ్య తలు నిర్వర్తించారు. ఉపాధ్యాయుల పాత్రలను కూడా విద్యార్థులే స్వీకరించి తరగతులను నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజశే ఖర్,నరేష్,మాలతి పాల్గొని విద్యార్థులను అభినం దించారు.కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా సాగి విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకుంది.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చ







**రాజేంద్రనగర్ డివిజన్ లో రూ.165 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాం..**
**సిసి రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్**
**ఐదేళ్లు కార్పొరేటర్ గా అవకాశం కల్పించిన ప్రజలకు కృతజ్ఞతలు..**
**కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా నెరవేర్చానని డివిజన్ కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ అన్నారు.రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని బుద్వేల్ లో 75 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను,శివరాంపల్లి శిశు మందిర్ లైన్ లో రూ.49లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మంగళవారం కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్,బీఆర్ఎస్ నాయకుల తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. డివిజన్లో ఇప్పటి వరకు సుమారు రూ.165 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.డివిజన్ ఇప్పటికే 95శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.సీసీ రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలన్నారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు.రాజేంద్రనగర్ డివిజన్ ను గ్రేటర్ హైదరాబాద్ లోనే ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామన్నారు.ఐదేళ్ళు కార్పొరేటర్‌గా అవకాశం కల్పించి ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కలిగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజనీకాంత్ గౌడ్ బండ్ల నరేందర్, శ్రీనివాస్ ఆదిత్య ఇద్రిస్ రాజుగౌడ్,సురేష్,సూర్య ప్రకాష్ రెడ్డి,శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## కిలాడి లేడీ అరెస్ట్..

**పెళ్లిళ్లలో బంధువుగా నటిస్తూ..బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్తున్న మహిళ**
**5.5తులాల బంగారు ఆభరణాల స్వాధీనం..**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** పెళ్లిళ్లకు హాజరవుతూ..బంధువుగా నటిస్తూ.. వివాహ మండపాలలో జరిగే కార్యక్రమాలకు హాజరై బంగారు ఆభరణాలు దొంగిలించిన కేసులో కిలాడీ లేడీని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మైలార్ దేవ్ పల్లి డిఐ మాక్సూద్ అలీ కిలాడీ లేడీ వివరాలను మంగళవారం తెలిపారు.ఎర్రకుంటలో నివాసముండే షాహిన్ బేగం(40)బ్యూటీషియన్ గా పనిచేస్తుంది.జనవరి 14న సిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకల్లో షాహిన్ బేగం పాల్గొంది.కుకట్ పల్లికి చెందిన ఇర్ఫాన్ భార్య 5.5 తులాల బంగారు గొలుసును తన బ్యాగులో పెట్టుకుని వివాహ మండపంలో తన బ్యాగును పెట్టింది.బ్యాగులు బంగారు ఆభరణాలు ఉన్న విషయాన్ని గుర్తించిన షహీన్ బేగం బ్యాగుతో ఉడాయించింది.ఇర్ఫాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.గత 25 రోజుల నుంచి సీసీ కెమెరాలు పరిశీలించిన పోలీసులు చివరికి షాహీన్ బేగంను నిందితురాలుగా గుర్తించారు.షహీన్ బేగంపై గతంలో రెండు కేసులు నమోదైనట్లు తెలిపారు.భర్తను హత్య చేసిన కేసులో ముద్దాయిగా ఉందని చెప్పారు.షహీన్ బేగం నుంచి ఐదున్నర తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు.

## ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**సుంకర రామ్మోహన్ రావు**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి10 (సూర్యరేఖ) :** లేబర్ కోడ్స్,విబి రామ్ జి చట్టం,జాతీయ విత్తన విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలని,1996 కేంద్ర చట్టం రక్షణ కోసం చర్యలు తీసుకోవా లని కన్ స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్య క్షులు సుంకర రామ్మోహన్ రావు డిమాండ్ చేశారు.ఈ మేరకు ఈ నెల 12 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొందామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ను రద్దు చేయాలి,విబిజి రామ్ జి బిల్లును రద్దు చేసి, నరేగా పథకాన్ని యధావిధంగా కొనసాగించాలి విత్తన,విద్యుత్ చట్టాల సవరణను ఉపసంహరించుకోవాలి,ఇన్సూరెన్స్ రంగంలో 100% విదేశీ పెట్టుబడులను ఉపసంహరించుకోవాలి,భవన నిర్మాణ కేంద్ర చట్టం-1996,అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం-1979 లను కాంట్రాక్ట్ కార్మికుల చట్టం-1970 లను పకడ్బందీగా అమలు చేయాలి,కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి,కార్మిక సంఘాల ప్రతినిధులతో వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించాలి బోర్డు నిధులు దుబారా కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలి,ప్రమాద మరణానికి రూ.10 లక్షలు,సహజ మరణానికి రూ.5 లక్షలు,దహన సంస్కారాల ఖర్చు,ప్రసూతి,వివాహ కానుకలను రూ.లక్షకు పెంచాలి.కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలి,కేంద్ర చట్టంలోని స్కాలర్షిప్స్, గృహవసతి,అడ్డాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి 2009లో నమోదు చేసుకున్న కార్మికుల కార్డులు వెంటనే రెన్యువల్ చేయాలి ఈశ్రమ్ గుర్తింపు కార్డులను భవన నిర్మాణ కార్మికులందరికీ అందజేయాలి కార్మికులకు అవసరం లేని సివిస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి,96 కేంద్ర చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన రూ.346 కోట్ల నిధులను తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు.

## ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికలో విజయం దిశగా కాంగ్రెస్



**సదాశివనగర్,ఫిబ్రవరి10(సూర్యరేఖ) :** ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికలకు మరికొద్ది గంటలు మాత్రమే మిగిలిన ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీకి భారీ బలం చేకూరింది.ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 6వ వార్డు నుంచి దాదాపు 150 మంది నాయకులు,ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.... ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 6 వ వార్డులో జరిగిన అభివృద్ధి పనులే తమను ఆకట్టుకున్నాయని వెల్లడించారు.ప్రధానంగా సీసీ రోడ్ల నిర్మాణం,ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ, కమ్యూనిటీ హాల్ అభివృద్ధి,ఎల్లారెడ్డి బస్టాండ్ పూర్తి,100 పడకల ఆసుపత్రి మినీ ట్యాంక్ బండ్,అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్,త్రాగు నీటి సమస్య పరిష్కారం,అనేక సంక్షేమ,మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేయాలని తెలిపారు.ఈ అభివృద్ధి బాటను మరింత ముందుకు తీసుకెళ్లాల నే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకే ప్రజల మద్దతు స్పష్టంగా కనిపిస్తోంది.

## పోలింగ్కు సర్వం సిద్ధం





**రామాయంపేట,ఫిబ్రవరి10(సూర్యరేఖ) :** స్థానిక మున్సిపాలిటీ పరిధిలో పోలింగ్ కు అధికారులు సర్వం సిద్ధం చేశారు.మంగళవారం ఎంపీపీ కార్యాలయం ఆవరణలో పోలింగ్ సిబ్బందికి బాక్సు,ఇతర సామాగ్రి అందజేశారు.పట్టణంలోని 24 బూతులకు సంబందించి పోలింగ్ సిబ్బంది ఇతర అధికారులు,పోలీసులు తమ సామాగ్రి తీసుకొని సంబంధిత స్టేషన్ కు వెళ్లిపోయారు.ఒక్కో పోలింగ్ స్టేషనకు ఐదుగురు సిబ్బందితో పాటు మరో ముగ్గురు కింది స్థాయి సిబ్బందిని కేటాయించారు.ఈ మేరకు వారు తమకు కేటాయించిన స్టేషన్లకు వెళ్లిపోయారు.

## చివరి నిమిషంలో నోట్ల పంపిణీ

**హైదరాబాద్ :** రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు .. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చాలా ఖరీదుగా మారాయి అనేది అర్థం అవుతోంది. పార్టీలు, అభ్యర్థులు అని తేడా లేకుండా.. డబ్బు, మద్యం, మాంసం, బహుమతులు, బంగారం, వెండిని ఓటర్లకు పంచుతూ.. వారిని ప్రసన్నం చేసుకుంటున్నారు. ఖరీదైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులు.. ఎలాగైనా కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా గెలిచి.. ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు.మరీ ముఖ్యంగా హైదరాబాద్ నగర శివార్లలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలో ఉన్న మున్సిపాలిటీల్లో ఓట్లను రాబట్టుకునేందుకు అభ్యర్థులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటుకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బిజినెస్ జోరుగా జరిగే పరిధిలో కౌన్సిలర్ పదవి కోసం అభ్యర్థులు కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. అది చూసి ఓటర్లే కాకుండా యావత్ రాష్ట్ర ప్రజలు కూడా ఆశ్చర్యంలో మునిగిపోతున్నారు.

# విశ్వక్ సేన్  అనుదీప్ కేవీ అన్-లిమిటెడ్ కామెడీ.. సెన్సార్ పూర్తి చేసుకున్న 'ఫంకీ'



మాస్ కా దాస్ విశ్వక్ సేన్, 'జాతిరత్నాలు' ఫేమ్ అనుదీప్ కేవీ కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ఎంటర్టైనర్ 'ఫంకీ' ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే చిత్రబృందం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని యు/ఏ సర్టిఫికేట్‌ను పొందింది, అలాగే దీని రన్ టైమ్ 128 నిమిషాలుగా ఖరారు కావడంతో మేకర్స్ దీనిని 'అన్ లిమిటెడ్ అబ్సర్డ్ ఫన్' ప్యాకేజీగా ప్రమోట్ చేస్తున్నారు. ఇండస్ట్రీ నేపథ్యంలో సాగే సెటైరికల్ కామెడీగా తెరకెక్కిన ఈ సినిమాలో విశ్వక్ సేన్ ఒక ఫిల్మ్ డైరెక్టర్‌గా కనిపిస్తుండగా, కయాదు లోహర్ కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన 'యమ యమ్మ' సాంగ్ మరియు ఫన్నీ ట్రైలర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేశాయి. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ 4 సినిమాస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి. వాలెంటైన్స్ వీకెండ్ కానుకగా వస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఫుల్ లెంగ్త్ కామెడీ రైడ్‌ను అందిస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.




# జన నాయగన్ 'విజయ్' ఫ్యాన్స్‌కు శుభవార్త

దళపతి విజయ్ అభిమానులకు శుభవార్త. జన నాయగన్ మూవీ నిర్మాతలు తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. సెన్సార్ బోర్డుకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకుంటున్నట్లు మద్రాస్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ మధ్య జరిగిన చట్టపరమైన వివాదం ముగిసింది. చిత్ర నిర్మాతలకు జడీఖీజపై వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి మద్రాస్ హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ కేసులో ఖఎచీ ప్రొడక్షన్స్ తరపున వాదిస్తున్న న్యాయవాది విజయన్ సుబ్రమణ్యం చేసిన అభ్యర్థనను జస్టిస్‌ౖ ఆశా అనుమతించారు. కేసును ఉపసంహరించుకోవాలని కోరుకుంటున్నట్లు నిర్మాణ సంస్థ హైకోర్టు రిజిస్ట్రీకి లేఖ ద్వారా తెలియజేసింది. సినిమాను మరోసారి రివైజింగ్ కమిటీకి పంపి సమీక్ష ప్రక్రియను కొనసాగించాలని నిర్మాతలు నిర్ణయించుకున్నట్లు కోర్టుకు తెలిపారు.  ఇకపై చట్టపరమైన చర్యలను కొనసాగించడం లేదని  లేఖలో నిర్మాతలు పేర్కొన్నారు. జడీఖీజకి వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకోవడంతో సినిమా విడుదలకు లైన్ క్లియర్ అయిపోయింది.  ఇప్పటికే జన నాయగన్ నిర్మాతలు ఈ చిత్రాన్ని జడీఖీజ  రివైజింగ్ కమిటీకి పంపినట్లు సమాచారం. సినిమా విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నారు.




# కమిట్‌మెంట్ కోసం ఫోన్లు వస్తూనే ఉంటాయి నటి షాకింగ్ కామెంట్స్

క్యాస్టింగ్ కౌచ్‌పై నటి ఎస్తర్ నోరోన్హా కీలక వ్యాఖ్యలు చేసింది. టాలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ అనేది ఇప్పటికీ కొనసాగుతుందని, కమిట్‌మెంట్ ఇస్తేనే చాన్స్‌లు ఇస్తామని చెప్పే దర్శకనిర్మాతలు చాలా మంది ఉన్నారని ఆరోపించింది. ఆడియన్స్ మాత్రమే క్యాస్టింగ్ కౌచ్‌ని కంట్రోల్ చేయగలరని ఎస్తర్ చెబుతోంది. ఆమె కీలకపాత్ర పోషించిన చిత్రం అమరావతికి ఆహ్వానం చిత్రం ఈ నెల 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఓ యూట్యూబ్ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో క్యాస్టింగ్ కౌచ్‌పై మాట్లాడింది. క్యాస్టింగ్ కౌచ్ అనేది ఇప్పటికే టాలీవుడ్‌లో కొనసాగుతూనే ఉంది. రెండ్రోజుల క్రితమే నాకు ఓ కాల్ వచ్చింది. కమిట్‌మెంట్‌కి ఓకేనా అడిగారు. నో చెప్పడంతో వదిలేశారు. చాలామంది హీరోయిన్లు ఇంటర్వ్యూలలో నేను కష్టపడి వచ్చాను.. టాలెంట్‌తోనే పైకి వచ్చాను, ఒక్కరు కూడా నన్ను కమిట్‌మెంట్ అడగలేదని చెబుతారు. కానీ అదంతా అబద్ధం. చాలా మంది కాంప్రమైజ్ అయినవాళ్లే. నటన రానివాళ్లు కూడా పెద్ద పెద్ద ప్రాజెక్టుల్లో ఎలా ఉంటారు? వాళ్లకు ఉన్న లోపాన్ని కప్పిపుచ్చాలంటే కమిట్‌మెంట్ ఇవ్వాల్సిందే. అయితే ఎవరు అడిగారు అనేది ముందే చెప్పరు. ముందుగా మీడియేటర్ ద్వారా కమింట్‌మెంట్ గురించి అడిగిస్తారు. ఓకే అంటే రెమ్యునరేషన్ ఇలా, లేదంటే అలా చెబుతారు. మనసైడ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే.. అడిగింది ఎవరనే పేరుని చెబుతారు. అందుకే ముందుగానే కమిట్‌మెంట్ అడిగింది ఎవరు అని కనిపెట్టలేం. సినిమాలలో ఎప్పుడు చీరలో కనిపించి.. బయటికి దేవతలా కనిపించేవాళ్లు కూడా అలాంటి పనులు చేస్తారు. అయితే నేను ఏ కేటగిరీలో ఉన్నాను అనేది వారికి  క్లారిటీ రావడం లేదు. కొంతమంది ఇంటర్వ్యూలో ఇలా మాట్లాడి.. తర్వాత అలాంటి పనులు చేస్తుంటారు. నేను కూడా అదే క్యాటగిరీ అనుకొని కాల్ చేస్తుంటారు. ఆడియన్స్ కూడా 'ఈవిడ బాగానే మాట్లాడుతుంది, కానీ ఏదో ఒకటి చేసే ఉంటుందని' అనుకుంటారు. అలాంటి వాళ్లు నా ఫిల్మోగ్రఫీ చూడాలి. ఒకవేళ నేను కూడా కమిట్‌మెంట్‌కి ఓకే చెబితే.. ఇన్నేళ్లలో ఒక్క పెద్ద ప్రాజెక్టు కూడా నా దగ్గరకు రాదా? నన్ను జనం ఇంతలా ప్రేమిస్తున్నారు.. నేను చేసిన ప్రతి ప్రాజెక్ట్‌ను ఆదరిస్తున్నారు. ఆడియన్స్, మీడియా సపోర్ట్ నాకుంది. అలాంటప్పుడు ఎందుకు నాకు అవకాశం రాలేదో ఆలోచించాలి.

**వాళ్లంతా అంకుల్స్ బ్యాచ్**


ఇండస్ట్రీలోకి కొత్తగా వస్తున్న యువతరం.. కమిట్‌మెంట్ గురించి అడగడం లేదు. వాళ్ల చాలా ఫ్యాషన్‌తో పని చేస్తున్నారు. అలాంటి పనులు చేసేవాళ్లంతా పాత బ్యాచ్. వారందరిని నేను అంకుల్స్ బ్యాచ్ అని పిలుచుకుంటాను. వాళ్ల ప్రయత్నాలు జరుగుతూనే ఉంటాయి. మనలోని లోపాలను ఆసరాగా చేసుకొని కమిట్‌మెంట్ గురించి అడుగుతారు. ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ అనేది కనిపించకుండే చేసే అవకాశం ఆడియన్స్‌కి మాత్రమే ఉంది. వాళ్లు ఫిక్స్ అయితే.. ఇక్కడ అలాంటి పనులు జరుగవు. హాలీవుడ్, బాలీవుడ్‌లో లాగా.. ఇక్కడ కూడా కాంప్రమైస్ అయి నటించే నటీనటులను బ్యాన్ చేయాలి. అలాంటి వాళ్లు ఎంత పెద్ద సినిమా చేసినా బాయికాట్ చేయాలి. అప్పుడే క్యాస్టింగ్ కౌచ్ ఆగిపోతుంది' అని ఎస్తర్ చెప్పుకొచ్చింది.




# 'టాక్సిక్'కు లీగల్ షాక్.. చెట్ల నరికివేత ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు

కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' మరోసారి వివాదాల్లో చిక్కుకుంది. బెంగళూరులోని పీణ్యజలహళ్లి సమీప అటవీ ప్రాంతంలో సినిమా షూటింగ్ సందర్భంగా అనుమతి లేకుండా వేలాది చెట్లను నరికివేశారనే ఆరోపణలు నిజమని కర్ణాటక అటవీ శాఖ తేల్చడంతో నిర్మాతలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. షూటింగ్ యూనిట్‌తో పాటు భూమిని లీజుకు ఇచ్చిన వ్యక్తులపైనా కేసులు నమోదు చేసినట్లు సమాచారం. ఈ పరిణామం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'కేజీఎఫ్' సిరీస్ తర్వాత యష్ నుంచి వస్తున్న సినిమా కావడంతో 'టాక్సిక్'పై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. మలయాళ దర్శకురాలు గీతు మోహన్‌దాస్ దర్శకత్వంలో డార్క్, ఇంటెన్స్ టోన్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. విజువల్స్, కథన శైలిలో కొత్త అనుభూతి అందించేందుకు వరల్డ్ క్లాస్ టెక్నిషియన్లతో పని చేస్తున్నట్లు యూనిట్ ముందుగానే వెల్లడించింది. టీజర్ ద్వారా యష్ డిఫరెంట్ లుక్ ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తించింది. ఈ సినిమాలో కియారా అద్వానీ, నయనతార, తారా సుతారియా, రుక్మిణి వసంత్ వంటి స్టార్ హీరోయిన్లు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. హుమా ఖురేషి, నటాలీ బర్న్ వంటి నటీమణులు కూడా ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, క్యారెక్టర్ విజువల్స్ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. యష్ స్టైలిష్ లుక్‌కు మాస్ ఆడియన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. అయితే తాజాగా అటవీ భూమిలో అక్రమంగా చెట్లు నరికివేశారనే ఆరోపణలు తీవ్రంగా మారాయి. షూటింగ్‌కు అనుమతి ఉన్నప్పటికీ, అనుమతి పరిమితులను దాటి అడవిలో చెట్లు నరికివేయడం చట్టవిరుద్ధమని అటవీ శాఖ స్పష్టం చేసింది. అటవీ శాఖ మంత్రి స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి ఫొటోలు సోషల్ మీడియాలో పంచుకోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. అనంతరం అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు కావడం ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. ఇది ఒక్కటే కాకుండా, టీజర్ విడుదల సమయంలోనూ 'టాక్సిక్'పై వివాదాలు చెలరేగాయి.

# యాక్టర్ కమ్ డైరెక్టర్ రవిబాబు సర్‌ప్రైజ్




నటుడిగా, నిర్మాతగా, డైరెక్టర్‌గా జర్నీ కొనసాగిస్తున్న రవిబాబు గురించి తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేదు. టాలీవుడ్‌లో ఉన్న మల్టీ టాలెంటెడ్ సీనియర్ యాక్టర్లలో ఒకరు రవి బాబు  లాంగ్ గ్యాప్ తర్వాత రవిబాబు డైరెక్టర్ కమ్ యాక్టర్‌గా ఆడియెన్స్ ముందుకు రాబోతున్నాడు. రవిబాబు స్వీయ దర్శకత్వంలో నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఝఓశీ. మేకర్స్ ఈ మూవీ అనౌన్స్‌మెంట్ వీడియోను షేర్ చేశారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో రవి బాబు యాక్షన్ అవతార్‌లో కనిపిస్తున్న విజువల్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఫ్లైయింగ్ ఫ్రాగ్స్, సురేశ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ షూటింగ్ మొత్తం పూర్తయినట్టు ప్రకటించారు. అంతేకాదు ఈ చిత్రాన్ని 2026 మేలో సినిమాను విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఈ చిత్రంలో రవిబాబు లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలో క్లారిటీ రానుంది. రవిబాబు చివరగా ఆర్‌పీ పట్నాయక్ డైరెక్షన్‌లో వచ్చిన కాఫీ విత్ ఏ కిల్లర్ సినిమాలో వన్ ఆఫ్ ది కీ రోల్‌లో నటించాడు. డైరెక్టర్‌గా 2021లో క్రష్ సినిమా తెరకెక్కించాడు.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,